మా గ్రంథాలు తెప్పించుకొనుడు
ధరలు తగ్గింపబడినవి
ఉచ్ఛల నాటకం ౮ అణాలు
గయోపాఖ్యానం ౮ ,,
గో. కవుల సంచిక ౧ రూపాయి
నిజాం రాష్ట్ర పరిపాలనం ౮ ,,
ఇంకా ఉన్నవి. వివరాలకు
గోలకొండ పత్రికకు వ్రాయండి.

గోలకొండ పత్రిక

హిందువుల పండుగలు అను గ్రంథము ప్రతి విద్యావంతుడు చదువవలెను. అందు అపూర్వ సిద్ధాంతములును విజ్ఞానప్రద విషయాలును కలవు.
పుటలు ౩౦౦ పైగా పటాలు
వెల రూ॥ మాత్రమే.
గోలకొండ పత్రికాలయం

10247°

ప్రతి సోమ, గురువారములందు వెలువడు అర్ధవార జాతీయ పత్రిక

సంపుటము ౧౭ ● హైదరాబాదు దక్కన్ [illegible] చిత్రభాను నిజ జ్యేష్ఠ శు॥ ౨ (౧౭-౬-౧౩౫౧ ఫ.) సోమవారము ● సంచిక ౧౪

చైనాలో జపానువారి విజయ పరంపరలు

సైబీరియాపై జపాను దూకుననే భయము

లిబియాలో టోబ్రుకుచుట్టు శత్రుసేనలు చేరుట

[illegible]నుండి [illegible]వరకు వివిధ కేంద్రాలనుండి వచ్చిన యుద్ధవార్తలిట వివరింపబడుచున్నవి–

చైనా

కియాన్సి రాష్ట్రమునకును చేకియాన్గ రాష్ట్రమునకు మధ్య సరిహద్దుకు [illegible] మైళ్ల దూరములో ఉండే [illegible] నుండి చైనీయులు లేచిపోయినారు– జపానీయులు జూను [illegible] తేదీన అందులో ప్రవేశించినారు– అక్కడనుండి [illegible] మైళ్ల [illegible]లో నుండు [illegible] నుండి కూడ చైనీయులు లేచిపోయినారు– [illegible] ఇప్పుడు చేకియాన్గ రాష్ట్రమునకు కియాన్సి రాష్ట్రముతో గల రైలు బాటలు [illegible] జపానీయుల వశమైనట్లు చెప్పవచ్చును– చైనీయ సేనలిప్పుడు తూర్పు కియాన్సి రాష్ట్రమున కడ్డముగా తూర్పునుండి పడమటికి పోతే [illegible] తూర్పునుండి పోయాన్గ చెరువులో కలిసే [illegible] దిబాటున్న జపానీయ సేనల నెదిరించుచున్నవి– ఈ తూర్పు కియాన్సి రాష్ట్రములో [illegible] కూడ జపానీయుల వశమైనది– [illegible] నుండి [illegible] మైళ్లలో చైనీయులు జపానీయులను వెనుకకు తరిమి ఇప్పుడు [illegible] పై దెబ్బ వేయుచున్నారు.

హూపే రాష్ట్రములో జపానీయులు జూను [illegible] తేదీన [illegible] నుండి [illegible]లో కు చేరినారు– [illegible] వాయువ్యదిశగా నడుచుచుండినప్పుడు చైనీయ సేనలు ప్రతిఘటించగా పోరాటము తగ్గినది ఇప్పుడు [illegible] దక్షిణమున ఇంకను జపానీయులు నిరుద్ధులై యున్నారు–

దక్షిణ [illegible] రాష్ట్రములో [illegible] మీదికి వచ్చుచుండిన జపానీయ సేన చైనీయులచే వెనుకకు తరిమివేయబడినది– [illegible] రాష్ట్రపు [illegible] భాగమందు జపానీయ సేనలు [illegible] లో [illegible] వచ్చిపడినవి– అక్కడ చైనీయులతో పోరాటము జరుగుచున్నది.

ఇదియిట్లుండ చేకియాన్గ రాష్ట్రములోను, కియాన్సి రాష్ట్రములో [illegible] దక్షిణములోను చైనీయుల సేనలు ఎదురుదాడులను చేయుచున్నవి. ఈ ఎదురుదాడులవల్ల [illegible] నగరము, మరి [illegible] పట్టణములు మరల చైనీయులచే ఆక్రమించబడినవి– [illegible] దక్షిణములో చైనీయ సేనలు [illegible] పోవుచున్నవి–

ఆస్ట్రేలియా ప్రాంతము

[illegible]

మహాయుద్ధానంతరము అప్పగించబడినట్టి దీవులపై అమెరికావారు దెబ్బవేయకుండ మరొకదిక్కును ఆ ప్రాంతపు సేనలు [illegible]కై జపానీయులు అల్యూషియను దీవులపై దాడికి యత్నించియుండ వచ్చునని అమెరికనులు అనుకొనుచున్నారు.

సైబీరియాపై జపాను దాడి భయము

జూను [illegible] తేదీన చైనీయ మంత్రివర్గము సమావేశమై సైబీరియాపై జపాను దెబ్బవేయుటకు సిద్ధముగనున్నట్లున్న దేశ కర్తవ్య మేమియని చర్చించినది– జపానీయ సేనలు ఎక్కువగా మంచూరియాలోకి చేర్చబడుచుండుటవల్ల ఈ భయము కలుగుచున్నదట.

ఈస్టిండీస్ దీవులు

డచ్చివారి ఈస్టిండీసు దీవుల పశ్చిమటిమోలో [illegible] ఇంకను డచ్చివారు కొందరు పోగించుచున్నారు–[illegible] జపానీయులు [illegible]–ఇందు చేపడమటిజావాలో ప్రతిఘటన ఆగిపోదని డచ్చి ఈస్టిండీస్ ప్రభుత్వముయొక్క ప్రచురణశాఖవారు ప్రకటించినారు

బ్రిటిషు పార్లమెంటు కామన్సు సభలో జూను [illegible] తేదీన విమానశాఖమంత్రి ఒక విషయము తెలిపినాడు–అదేమనగా జావాలో కొందరు బ్రిటిషు వైమానికులు చిక్కకొనిపోయినారట– వారల సమాచారము ఇంతవరకు తెలియుటలేదట [illegible] నుండి చాలమంది బ్రిటిషు వైమానికులు తప్పించుకొనినారట కాని ఎన్ని సంపూర్ణ వైమానికదళములు బయటపడినవో చెప్పజాలక పోయిరి.

రష్యా

రష్యాలో ఖార్కోవు రంగంలో జర్మను సేనలు ముందుకు త్రోసికొనిరాజాలకుండ రష్యనులు ఆపగలుగుటయేగాక, రష్యను లిప్పుడు స్వయముగా జర్మనుల మీదికి పోయి దెబ్బలువేసి వారలను వెనుకకు తరుముగలుగుచున్నారు.

క్రిమియాలో జర్మనుమూట్టడిలో చిక్కయున్న [illegible] విడుదలకు తోడ్పడుటకై రష్యనులు [illegible] దళములను పంపించినారు–ఈ నౌకల మీదనుండి జర్మను సేనలపైకి ఫిరంగుల దెబ్బలు వేయబడుచున్నవి– ఈ నౌకల మీదనుండి కొన్ని సేనలుకూడ క్రిమియాలో దిగి జర్మను సేనలకు నష్టములను కలిగించి పారిపోవుచున్నవి– క్రిమియాలోని జర్మను సేనలకు సహాయము చేర్చుట [illegible]

[illegible]

లిబియా

[illegible]

[illegible] ఎల్ టామార్ జర్మనుల వశములో నున్నది– ఉత్తరమునమరొక జర్మను సేనాదళము [illegible] దక్షిణమున టోబ్రుకుకు [illegible] మైళ్ల దూరములో చేరియున్నది– [illegible] జర్మనుల [illegible] సైనికదళములు [illegible] మైళ్ల దూరములో టోబ్రుకు [illegible] బ్రిటిషువిమానములు [illegible] జర్మనుల [illegible]

జర్మనుల స్థలాలపై బ్రిటిషు విమానములు [illegible] మాల్టాపై జర్మనులు బాంబులు వేయుచున్నారు–

[illegible]

ఇండియా, చైనాల భవిష్యత్తు

అమెరికా పత్రికలో విమర్శ

“ఏష్యా” అను అమెరికావారి మాసపత్రికలో [illegible]

[illegible]

“... మలయావారి యొక్కయు, [illegible] యొక్కయు, చైనీయులయొక్కయు [illegible]”

హార్లనాయకుడు పట్టుపడుట

సైనికుల ప్రయత్నములు

[illegible]లో పీర్ ఫాగెహారీ తానుచంపుట మున్నగులనేకము లైన తప్పులను గురించి న్యాయ విచారణ చేయుటకు పాంకేన్ మహారీయొక్క కుమారుడగు అహమ్మదును పట్టుకొనవలెనని తల పెట్టబడియుండెను– అతనినిప్పుడు సైనికదళమొకటి పట్టుకొనగలిగినది– అతనుఅనుచరులిద్దరును, మరి [illegible] మంది హార్ సభ్యుల పట్టుబడినారు– తప్పించుకొని పారిపోయియుండిన మరొక నాయకుడు యూసూఫ్ అను వాతనిని [illegible] సుక్కూరు ప్రాంతములో అహమ్మద్ అను వాతడు చాల ప్రసిద్ధి చెందిన హార్ నాయకుడు–

సైనికులు మహోత్సాహులను సుక్కూరుకు [illegible] దిశనుండు గుట్టలమధ్యలోపోయి [illegible] గ్రామము అనుగాలించి మరొకనాని [illegible] దాచేసి [illegible] మందిని అరెస్టుచేసిరి– [illegible] మధ్యరోడ్డుమీద ఒకఅడ్డంకును పెట్టుటకు ప్రయత్నించుచుండిన ౩౦–౪౦ మందిని ఒక సైనిక దళము బెదరగొట్టెను– మాతారి ప్రాంతములో గస్తుతిరుగుచుండిన ఒక సైనికదళము [illegible] మందిని అరెస్టుచేసి హైదరాబాదుకై లుకుపంపించెను.

సాకండీవద్ద ఒకగస్తుదళము [illegible] మందిని అరెస్టుచేసెను– ఈ ప్రాంతములో గాలించగా మరి [illegible] మంది చిక్కిరి– గండాదహ్ ప్రాంతములో గాలించి ఒక రైఫిలును తోటాలను వేయుయంత్రమును అనేకము లైనతోటాలను వశపరచుకొనిరి. మరికొందరు సాయుధుల దుస్తులు పట్టుకొనబడినారు– కొందరు ఒక్కొక్కనికి [illegible] రూపాయల లెక్కన పోలీసులకు లంచమివ్వపోయిరిగాని పోలీసులంగీకరింపలేదు.

జూను [illegible] తేదీన [illegible] చంపినందుకై [illegible] ప్రాంతములో ఈ హత్యలో [illegible] నవారున్నారని తెలిసి అక్కడి గ్రామములకు [illegible] శిక్షవిధించబడినది.

ఇప్పటికి బందిపోట్లు జరుగుచున్నట్లు వార్తలు వచ్చుచున్నవి– [illegible] నుండి [illegible] నుండియు [illegible] ఇందుకై [illegible] అరెస్టు చేయబడినారు– సాయుధులైన బందిపోటువారలు [illegible] దాడిచేసి ఇద్దరిని దంపి [illegible] చేసినారు– ఇందుకై మిలిటరీవారు [illegible] పోలీసు, [illegible], [illegible] అవసరమనిపించిన [illegible] పట్టుకొనినారు.

[illegible] అ [illegible] హార్ అందాగుకొనియున్నారు– ఈ విషయములో సహాయమునకై [illegible] అధికారులు కేంద్రప్రభుత్వమును అడిగినారు.

మానవ స్వాతంత్ర్య చతుష్టయము

సంయుక్త రాజ్యదినోత్సవములో రూజ్వెల్టుగారి వివరణ

జూను [illegible] తేదీనాడు మిత్రమండలి రాజ్యముల దినసందర్భమున రూజ్వెల్టుగారు ఈక్రింది విధంగా ఉపన్యసించిరి:

“నేడు మనపతాకదివసము ఈనాడు మనశత్రువులనుఓడించి మానవస్వాతంత్ర్యము నాధారము గాగొని నిజమైనశాంతి స్థాపించుటకు అంకితమైనమన మిత్రమండలియైన సంయుక్తరాజ్యాలు చేసిన ప్రకటనను కూడ మనము స్మరించి ఉత్సవముగా పాలించుచున్నాము. ఈనాడే మెక్సికో రిపబ్లికన్నూ, ఫిలిప్పయినులంకలు కామన్వెల్తున్నూ మనతో చేరినవి– స్వాతంత్ర్యయోధ బృందములో చేరిన ఈదీరులకు స్వాగతమిచ్చుచున్నాము.


నాలుగు స్వాతంత్ర్యములు

“మానవులందరికిన్ని [illegible] [illegible]

[illegible]

ఇంగ్లాండులోను, మాస్కోలోను, ఆస్ట్రేలియాలోను, న్యూజిలాండులోనుకూడ సంయుక్త రాజ్యదినోత్సవములు జరిగినవి.

హిమాలయ యోగిరాజ్ ప్రొఫెసర్ దావ్, “మెస్మరిస్టు” హైదరాబాదులో యున్నారు



[illegible] సంయుక్త [illegible] 1935 సం॥నుండి హిందూస్థానములో సంచారముచేయుచు తమ స్వశక్తియొక్క మహాత్మ్యముతో ఆశ్చర్యము గలిగించుచున్నారు. యోగిరాజ్ గారు [illegible] సిద్ధినందినవారు, వారు తమ [illegible] శక్తిచే ఎంత భయంకరమగు వ్యాధియైనను అనగా, క్షయ, ఉబ్బసము, పాలద [illegible], పక్షవాతము, మూర్ఛ, పిచ్చి, [illegible], కుష్ఠు, [illegible] రోగము, [illegible], [illegible] మొదలగువాటి చికిత్స చేయుదురు– స్త్రీలు [illegible] బహిష్టుకాకుండుట, వీర్యదోషమువల్ల పూర్తిగా అగిపోయిన [illegible] నయము చేయుదురు–యింతేకాక మీ హృదయమందలి విషయములను తమస్వశక్తిచే కనుగొందురు–తమ [illegible] పూర్తిగా వ్రాసియివ్వబడును– నోటు: ఎవరికైనను [illegible] ప్రత్యేకయంత్రము యివ్వబడును జిల్లాలవారు 3 ప్రశ్నలను [illegible] పంపిన [illegible] జవాబు [illegible] పొందగలరు. ఇంతకుముందే చాలమంది లాభముపొందియున్నారు. [illegible] ఫోటోలు [illegible] చేయబడును. [illegible] సమయం, ఉదయం 8 నుండి 12, సాయం. 4నుండి 7.

ప్రైవేట్ సెక్రటరీ– [illegible]
గది నెం 7 రాయల్ హోటల్, నాంపల్లి,
హైదరాబాదు– ఫోన్ నెం 3462

Khon & Sons

భాషాసంస్కృతి వాదము

బూర్గుల రంగనాధరావు బి ఏ- గారు

నిజాంరాష్ట్రముయొక్క ౩వ ఆంధ్రమహాసభ షాదునగరంలో జరిగినప్పటినుంచి ఈవాదము బయలుదేరినది ఆంతకుపూర్వము ఎప్పుడుకూడా కేవలభాషాసంస్కృతులకుసంబంధించిన ఒకకేంద్రసంఘము మనరాష్ట్రములోలేనికొఅవ ఎవరికీ కనిపించలేదు సుమారు నాలుగైదేండ్లనుండి, నిజాంరాష్ట్రాంధ్రమహాసభలలో ఈశుద్ధభాషావాదులకు తావులేదని స్పష్టపడుతూవచ్చింది- అంతేకాక నానురాను ఆంధ్రమహాసభలలో "ఆంధ్రత్వం"అనేది లేకుండా పోతున్నదనేసంగతి స్ఫురింపజొచ్చింది, చివరకి, గతసంవత్సరము చిలుకూరులో అంగీకరింపబడ్డ, ఆంధ్రమహాసభనియమావళిలోని "ఆంధ్ర"శబ్దనిర్వచనం, ఆసభలోని కొన్నిచర్చలు ఈ అభిప్రాయాన్ని బలపరిచాయి ఐదవఆంధ్రమహాసభలోనే, భాషాసంస్కృతిపట్ల ఆ మహాసభ చూపుతున్న అశ్రద్ధను అరికట్టుటకై "అభివృద్ధిపక్ష"మనుపేర సంఘము ఏర్పడింది- తర్వాత, నిజామాబాదు సభలోజరిగిన సంఘటనములవలన అభివృద్ధిపక్షమును బలీయముగాచేయవలసివచ్చెను ఆసందర్భములో శ్రీసురవరముప్రతాపరెడ్డిగారి అధ్యక్షతన దానికి మేలైనరూపంఏర్పడెను ఒకసంవత్సరమువరకు అపక్షం చాలాపట్టుదలతో పనిచేసెను అంతలో సత్యాగ్రహముఏర్పడినందున ఎక్కువ పనిచేయజాలకపోయెను అపక్షములోపనిచేయు యువకులలో కొంతమంది ప్రస్తుతం తమకొట్లాటం గుమార్చుకొని భాషాసంస్కృతివాదులపై కత్తికట్టినారని అప్పుడప్పుడువారు పత్రికలలోచేస్తున్న ప్రకటనలవలనను, మామూలు సంభాషణలలోను తేలుతుంది

ఏదిఎట్లున్నా ఆంధ్రమహాసభలో రెండుపక్షాలు ఏర్పడినమాట వాస్తవమైనది- కాని ఒకవైపు మహాసభయొక్క వైఖరి (Policy)బలీయమవుతూవుంటే, ఏమీపనిచేయక దినదినముక్షీణిస్తూ అదృశ్యమైంది రెండవపక్షం ఇక అప్పటినుంచి మధ్యమధ్య కొందరుయువకులకు ఏదోపొంగురావడం, ఒకసంఘాన్నిస్థాపించడం, ఎన్నికల్లోనే దుమ్ములాడుకోవడం మళ్లీ మాటుమణిగివుండడం సంభవిస్తూవచ్చింది దీన్నిబట్టిచూస్తే యిలాంటి యువకుల్లో యీవిషయంపట్ల ఒకనిశ్చితాభిప్రాయంవున్నదనిత్తోస్తుంది- కాని దాన్ని స్వయాన మాలోనికి తెచ్చుటకు ఎవరికీసాధ్యంకాలేదు దీనికి బాధ్యులు యువకులే, ఇట్లామధ్యమధ్య పొంగు వచ్చిపోవడంచూస్తే అడుగున ఏదోనిజమైన గట్టి పదార్థం యదార్థంగావుందని ఒప్పుకోవలసి వస్తుంది- ఇంకా మనలోఅందరికి "ఆంధ్రత్వం" నశించలేదని మనమంతా సంతసించాలి- కాని మాస్తుమాస్తుండగనే ఆంధ్రమహాసభఒక విపరీతవైఖరి అవలంబించింది- ఎప్పటికప్పుడు "గోలకొండపత్రిక"లో వస్తున్న వార్తలు జరుగుతున్న వాదోపవాదనలు, సభలలోని ఉపన్యాసాలు చూస్తూవుంటే ఆశ్చర్యం విచారంకలుగుతూంది ఇలాంటి దుస్థితిలోవున్నాంమనం- మనభాష,మనసంస్కృతి మనసభ్యత, మన సారస్వతం, మనకళ, మన పూర్వప్రతిభ మరలఒకసారి పునరుజ్జీవింపచేయుటకు మధ్యమధ్య వెల్లువలవలె ఒకశక్తిమనలో ఆవాహనఅవుతూంటూంది- అణగిపోయి అణచివేయబడిన ఆంధ్రత్వమే తలయెత్తుతూ వుంటూంది-

ఇంతకూ మనంకోరుతున్న దేమి? ఏదిమనకు అత్యవసరములేదు? ఆంధ్రమహాసభకు వ్యతిరేకులెవరూకారు అంతమాత్రము ఎవరూవుండరు- మనంకోరదల్చిందిఒకటే ఏదికేవ్రత్యేక రాజకీయమతసాంఘికవ్యవస్థకు సంబంధించని సారస్వత సంఘం- ఇంతవరకు ఇలాంటిసంస్థనొకటిమనం స్థాపించలేకపోయినందుకు సిగ్గుపడాలి కవులు, కథకులు, వ్యాసకర్తలు, నాటకకర్తలు విశేషులు ఒకమాటలో రచయితలుఅయినవారికి రాజకీయాభిప్రాయాలు ఉండకపోవు- ఉండవలెనుకూడా ఏ (generation) యుగంలోనైనా ఆయుగయిలకే అయుగమునకు సంబంధించినసారస్వతమును సృష్టించేవారు అయాయుగపు జాతీయజీవితమును ప్రతిబింబింపజేయనిసారస్వతము సజీవమైందికాదు- సాహిత్యముయొక్క ముఖ్యలక్షణమేఇది జాతీయజీవితంలో నేరాజకీయాలు, సాంఘిక ఆర్థికవిజ్ఞానిక మతసంబంధమైనవిషయాలు ఉంటాయి, సారస్వతసంఘాల్లో విభిన్నరాజకీయ దృక్పథములుగలవారు జాతిమత స్త్రీపురుష భేదములేకుండా చేరవలెంగదాలి ఏంతకొద్దిమందిఅయినా సరే ఇలాంటిసంఘం ఒకటి వెలయాల్సి దాని ఒకదానితో ఇంకొకటి పెనవేసుకకూడని కలగాపులగంచేస్తూఉంటే విపరీతక్రమంగాజరుగదు- దేనికదే ప్రత్యేకంగాఉండాలి ఇందులోకష్టం లేదు- మేము విభేదాలు లేవడంలేదు దేశాన్ని పంచిఇవ్వమనడంలేదు పైగా, స్వక్రమమైనకార్యంలో సుగాజరగాలంటేసమర్థతEfficiency పనమ రావాలంటే ఇలాంటి ప్రత్యేకసంస్థలుతప్పకుండా ఉండాలి- మనం ఏదేశాలనుంచి రాజకీయాందోళనలను, అభిప్రాయాలను, భాషాలను యొవుపుతెచ్చుకుంటున్నామో ఆదేశాల్లో కేవలం రచయితలకోసంఅనీ ప్రత్యేక కళలకోసమనీ సంస్థలున్నాయి అసంఘాల్లో రాజకీయాలకు తావులేదు ఏపార్టీవాడైనా చేరవచ్చును- రాయల్ అకాడెమీలు ఎడ్యుకేషనల్ సొసైటీలు, జర్నలిస్టు అసోసియేషన్లు లలితకళాసంఘాలు [Fine Academies] రెన్నోవున్నాయి ఇలాంటిసంఘమే హైదరాబాదులోని ఆంధ్రభాషాభిమానులకోసం ప్రత్యేకంగా ఉండాలనే ప్రయత్నం అణగద్రొక్కబడుతూఉండవేము నిజాంరాష్ట్రాంధ్రుల కందరికీ తలవంపుగా ఉంది

ఇకముందుప్రవేశపెట్టబడబోవు నూతనవిద్యావిధానంతో మనభాషపూర్తిగా కుప్పకూలిపోతుంది- ఇదిప్రతిఆంధ్రుడు గ్రహించవలసిన విషయం- ఆంధ్రుడైనవాడెవడూ ఇంత అన్యాయాన్ని సహించజాలడు-ప్రభుత్వ ప్రయాణ వైఖరి బహుళశబ్దములనుండివస్తున్న ఆంధ్రమహారాష్ట్రకర్ణాటకసంస్కృతులను అణచిపెట్టె ప్రయత్నంవలె కనపడుతూంది దీనిని అడ్డగించేదానికి ఆంధ్రమహాసభయేమిప్రయత్నం చేసింది? ఏమీచేయలేదు చేయాలంటే ఎంతైనాచేయ్యవచ్చు ఈనూతనవిద్యావిధానాన్ని బహిష్కరిస్తూకనీసం అధిక్షేపసూచకమైన ఒకఖునిశ్చ తీర్మానంకూడా చేయలేదు-

భాషాసంస్కృతికి సంబంధించినంతవరకు ఆంధ్రమహాసభ'అంటుముట్టుకుహరిదాసు'తత్వం (Isolationist) అవలంబిస్తోంది ఈతత్వమే నేడు రేపుయితరులలోకూడా ప్రాకిపోయింది ఇదిమరీవిచారింపదగ్గది మనరాష్ట్రీయులే, రాష్ట్రేతరాంధ్రులను పెరవారు (strangers) గా చూచేటంతవరకువచ్చింది- గతసంవత్సరం నవ్యసాహిత్యపరిషత్తు హైదరాబాదులో జరుగకపోవడానికి యిదేముఖ్యకారణం ఈ"రాత్రి క్రిందిక ప్పు"వృత్తినిర్మూలింపబడాలి- మనమంతాఒకటి అనేభావంపాదుకొనిపోవాలి ఆంధ్రరక్తంఒకటేఅనే భావం వెల్లుకట్టాలి ఈభావాలేమనకుయెన్నడైనా విముక్తులనుచేసేది- ఈఅవకాశాన్ని పురస్కరించి బ్రిటిషుసోదరాంధ్రులకు అక్కడిఆంధ్రమహాసభవారికీ ఈరాష్ట్రంలోప్రచారంచేయవలసిన అవసరంముఖ్యమనిమనవిచేస్తాను

ఏదేశంలోకానిఏవర్గంలోకాని అటుపాటలకువినోదాలకు క్లబ్బులువుంటాయి- అవికేవలం సాంఘిక సాంగత్యము (Social Intercoorse)ను పెంపొందింపజేస్తాయి. వ్యాయామము శక్తిత్వవ్యాసరచనపోటీపెట్టి మానవుల సర్వశక్తులను ప్రోత్సహిస్తాయి- ఇలాంటిసంఘాలు వర్తమానపురాజకీయాల్లో పాల్గొనకూడదు- అవి పూర్తిగా 'క్లబ్బులు'గానే ఉండాలి- ఎందుకంటే ప్రభుత్వోద్యోగులు రాజకీయాలతో పొత్తుగా సంబంధములేనియితరఉద్యోగులు వృత్తులుకలవారువుంటారు- వీరిలోయెంతోమంది తెలివిగలవారు విఖ్యాతపండితులు కవులురచయితలు వుంటారు- వీరురాజకీయాల్లో పాల్గొనవిచ్ఛగింపరను కొనుడు పాల్గొనజాలకూడా వీరిగతియేంకావాలి-వీళ్లమేధాశక్తులు విజ్ఞానసంపద కళావైదగ్ధ్యము సంఘానికి పనికిరాకుండా పోవల్సిందేనా? ఇలాంటివారినిప్రోత్సహించి వారిద్వారా మనం లాభంపొందుటకుఅవకాశాలుకల్పించుకోవద్దా?

మనంప్రతినిత్యం ప్రతీఢిల్లీలో తెలుగువాడు వుండాలనీ తెలుగుభాష తెలుగుసంస్కృతితెలుగు ప్రత్యేకతస్వజాతీయమైన అందచందాలతోకవితశిష్టమైనస్వరూపంతో చిరస్థాయిగా ఉండాలని కోరుతున్నాము- ఏనిజమైన ఆంధ్రుడు కోరడు,!

ఇదంతా, నిజంగానిజమైనఆంధ్రభాషాభిమానంవున్నవాడికి వింతనేమువ్యాఖ్యానపరంగాకనపడకమానదు- ఎందుకనగా, ఆభాష అనేదేమునం, మనది, ఆశభావాలకుపునాది- అపునాదిమీదనే ఆంధ్రోద్యమము, ఆంధ్రులసౌభాగ్యము, ప్రగతి ఆధారపడివున్నది

అపునాదిలేనిమానవునకు యేదీ అవసరంగా కనపించదు

ప్రకటన మహక్మ నిజామత్ అబ్కారి సర్కార్ ఆలి

మూడవ సేమాహి సన్ ౧౩౫౧ ఫస్లి జాగీరాతు కల్లు అమదని చెక్కులు ఈ మహక్మాలో క్రిందితారీఖులందు ఇవ్వబడును

మొదటిమూర్చునుండిగానఫాలేకరీ సన్ ౧౩౫౧ఫ			
రెండవ ,,	౧౬	,,	,,
మూడవ ,,	౧౬ మెహర్	,,	,,
నాల్గవ ,,	౧౧ ఆబాన్	,,	,

అందరు జాగీరుదారుగార్లు మరియు మక్తెదారుగార్లు పైనిర్ణయించిన తారీఖులలో చెక్కులుతీసుకొనే ప్రయత్నము చేయవలసినది

మదద్గార్ నాజింఅబ్కారి

మేతకరువుబాధ పీడించుచున్నది

[బి-వి-] జగ్గాము, ౨౫-౬-౪౨

ఈతాలూకాలో యింతవరకు వర్షములుకురియలేదు-మృగశిరకార్తె (౩)దినములలో ముగియనున్నది-కానివర్షము పేరుకైలేదు యింతవరకుకూడ అతితీక్షణమైన యెండలు కాయుచున్నవి- మనుష్యులకుత్రాగుటకునీరుకూడ సరిగాలభించుటలేక ఒండుమట్టితోకూడినీరు త్రాగుటచే నానారోగములకుగురియగుచున్నారు- పశువులకు గడ్డిలేక రైతులుచాలాయిబ్బందులపాలగుచున్నారు- రు౧౦(౦ (౫)చొప్పున కట్టల ప్రకారం అదికూడ యెంతో కష్టపడి సిద్ధిపేట తాలూకాప్రాంతము (౫౦)మైళ్లదూరముపెళ్లి తెల్పించుచున్నది- అట్టిచొప్పు(౫)కట్టలు ఒకనాగటిపశువులకు ఒకరోజుకుసరిపోవును- కొన్నిస్థలములలో రైతులవద్ద డబ్బులేక మరియుఆప్రాంతములో కొన్నిటికి గూడ మేతలభించుటలేదు-ఈలేకన్ను, తాటికమ్ము, ఎరుకల, కొడుకలకు వేప మోతుకు మున్నగుఆకులనువేసి నారు-ఇప్పటికి అదిదొరుకుటలేదు, ఇట్టియిబ్బందులవలన కొన్నిస్థలాలలోపశువులు చనిపోవుచున్నవి-(బెజవాడ,కొండపల్లి,) నుండిజొన్నడ్డికొనితెచ్చిబ్రతికించుకోవలెనని నాలుగైదుసార్లు లభించుటలేదు-యీతాలూకానుండి కొందరు రైతులు యిదివరకు బెజవాడప్రాంతముపెళ్లి వాగినులు దొరకక వాపసువచ్చినారు-

---

ధర్వాడ పరిస్థితులు

(ఒకవిలేఖరి)

ఈగ్రామముతాలుక్కాలో సుమారు౭వేల జనసంఖ్యగలిగినట్టిది ఇచ్చట పద్మశాలీయులు అను చేనేతపరిశ్రమ చేయువారు ఎక్కువగానున్నారు-వారుమగ్గములు చాలాక్షీణమైనందువలన జీవనోపాయమునందు చాలా కష్టపడుచున్నారు-ప్రభుత్వమువారిసహాయము చాలాఅవసరమైయున్నది-

ఇచ్చటబ్రాంచిటపాగలదు-కాని జనులకు సకాలమునకు టపా అందుటలేదు-

ఇచ్చట హరిజనులసంఖ్య సుమారు (౭౦౦) గలదు-వారికిత్రాగునీటివసతి బాగాలేనందున అనేకరోగములకు గురియగుచున్నారు-అందుకై వారు త్రాగునీటిబావిత్రవ్వించుటకై ప్రభుత్వమునకు విజ్ఞాపనపత్రములుపంపినట్లు తెలియుచున్నది, సర్కారువారు వారికొరకైఒకబావిని త్రవ్వించినచో చాలా మేలుచేసినవారలగుదురు-

ఇచ్చట సుమారు౨౦౦బాలురుచదువు ఒక ప్రాథమికపాఠశాలగలదు- ఇంత గొప్పబడిలో ఐదవతరగతిఏర్పాట్లులేవు- మరియు ఇంగ్లీషుబోధించుఏర్పాట్లుకూడా లేవు-

ఈసంవత్సరము ఖరీఫ్‌రబ్బీపంటలు తక్కువగుటవలన పశువులకు మేతలుదొరకనందున తమ కెన్నినష్టములున్నా పశువులకువీలైనంత బ్రతికించుటకైయత్నములెన్నిచేసినను వకాలమునకు మేత అందారక రైతులుదుఃఖించుచున్నారు- గామ సమీపమునగుట్టలపైనుండు కొరసాకహైవతెచ్చి ఆ పశువులతుధ్యాధనోడు నివారించుదమనిన ఆడవిశాఖాధికారియగు చౌకిదారుగారుఅనుమతిన్వంధించినారు-దీనరైతులు చాలామొఱపెట్టి అడుగగా, పెంచుకొనిపశుక్కొంటికి రూపాయిచొప్పున చెల్లించితెచ్చుకొమ్మన్నారు విధిలేక కొందరు సమ్మతించినారు-కొందరు డబ్బుచెల్లించశక్తిలేక అవస్థపడుచున్నారు-

ఇక్కడ వెట్టిచాకిరి చాలాకలదు- దానిని పైఅధికారులు ప్రత్యేకముగా విచారించి నివారింపప్రార్థితులు-

---

"బ్లాక్ ఔట్"లో దొంగతనాలు

బొంబాయిపోలీసువారు ఆనగరంలో జానువరిఒకతారీఖున బ్లాక్ఔట్‌సోదాలుచేసి ౨౦మందిపతాకులనుపట్టుకొనిరి వారలు ౨౦౦మందికొండజారులలోనివారలనుచున్నారు- ఈ౨౦౦మంది లోపలవారలు రాంపూరీగలు ఉన్నారట-వీరలలో కొందరుశాసనవిరుద్ధముగా మద్యముచేసివిక్రయించుకొందురట- కాని ఆ నేరులు జూదము లాడుచుందురు-వీరలు నగరంలో దీపాలుఆర్పిన ప్రదేశాలలో అనేకములైనదొంగతనములు చేసినారని పోలీసులనుచున్నారు-

---

అబద్ధంవ్రాత

ఎవరో-సురోగర యస తెకయుడు నిజాం రాష్ట్రవిశ్వబ్రాహ్మణుల విరాదపత్రికలను శీర్షికతో నాపేరుపత్రికరనివాహకుడు ౪ వింటించి వస్తున్నవికను మాసంఘమునకు అసకృత్తు సాధకులము వ్రాసినాను-అట్టివ్యాసముతో నాకెంతమాత్రము సంబంధములేదు నేనావ్యాసము వ్రాయలేదు-

ఇట్లు
కామారి లక్ష్మణాచారి

నిజామాబాదు ఆర్యసమాజము వార్షికోత్సవము

"ఆర్యసమాజము నిజామాబాదు వార్షికోత్సవము మహావైభవముగా జరిగెను ఆ సదర్భములో ఆర్యప్రతినిధిసభ హైదరాబాద్ స్టేటునుండి పం- వినాయకరావు బారట్ లా గారును పం- నరేంద్ర జీ పం-బన్సిలాల్ వ్యాస్ ప్రహ్లాదు భజనలు పాల్గొనిరి- మూడురోజులవరకు గోశాలలను విశాలస్థలములో పం-వినాయకరావు గారు ప్రజలకు ఉపన్యాసమొసగిరి- తుదిదినమున కేశవ మెమోరియల్ స్కూల్ కొరకు రు ౧౦౦-౦-౦ నూరురూపాయలనుంచి పండిత్ గారికి సమర్పించవలెనని ప్రకటించిరి"

పైవాక్యములను రయ్యతుపత్రికలో చదివినాకు చాలా ఆశ్చర్యమగ్లినది- ఏమందునగా, ప్రపంచములో ఆర్యసమాజము స్థాపించుటకు కారణము-అసత్యము త్యజించి సత్యము స్థాపించుటకొరకై యుండి నేషనల్ న్యూస్ పత్రిక ఎడిటర్ గారు ఆర్యప్రతినిధిసభ హైదరాబాదు స్టేటు సియస్ మంత్రిగారైయుండియు విచక్షణ లేకుండా ... వ్రాయుట ఆశ్చర్యము ... ఉత్సవముయొక్క సంగతులేమనగా- ...బాదు ఆర్యసమాజము వార్షికోత్సవము ౨౨-౨౩-౨౪-మే తేదులలో నిశ్చయమైనది ఉత్సవముకొరకు హైదరాబాద్ నుండి ౨౧-౫-౪౨ నాడు నిజామాబాదుకు పండితులు వచ్చేవారుండిరి-గాని ఆర్యప్రతినిధిసభ అధ్యక్షులు వారికిమంత్రిగారి ఆర్యజగత్తులో ఎన్నడు జరుగనిగొప్పస్వాగతమేర్పరుపబడినదని ఏర్పాట్లువిని ౨౧-౫-౪౨కో పోవలేకుండా ౨౨-౫-౪౨ ఉదయం రైలుకు హైదరాబాదునుండి బయలుదేరిరి-నిజామాబాదునుండి మహార్యాదికులు సేఠ్ ప్రసాదు మోటర్ తీసుకొని రైలురాకముందే కామారెడ్డి రైల్వేస్టేషనుయొద్దకు పోయియుండి రైలురాగానే రైలునుండి పం-వినాయకరావుగారిని పం- శ్రీరామశర్మ శాస్త్రిగారిని దిగింపించి మోటర్ కారులోనే ... నిజామాబాదు బయలుదేరిరి దక్షిణకేసరిగారికి స్వాగతమున మోటమసమ్మతులో ఆశ్చర్యమైనది- రైలుకుండగానే నిజామాబాదు చేరను రైలుస్టేషనుయొద్ద అఖండస్వాగతమొసర్పబడియునని మహానుభావులంతా వాలంటీర్లు ... నల్లపట్టీలను పెద్దకల్లర్లుండాలును తీసుకొని ప్లాట్ ఫారముమీద వేచియుండిరి- రైలురాగానే రైలులో దక్షిణకేసరిగారు లేదని కామారెడ్డి స్టేషనులోనే దించుకున్నారని మోటరులో నిజామాబాదుకు వస్తాయున్నారని తెలిసినందున స్వాగతమండలివారు జనుల్పను తో స్టేషనుండి వాపసుఅయి గోశాలకువచ్చిరి అంతలోనే మోటర్ వచ్చిచేరెను. మోటరులో యున్నా వారికి నల్లరుమాలాలతో ముర్దాబాద్ ధ్వనులతో స్వాగతమిచ్చి శాంతముగా ... పోయిరి

౨౨-౫-౪౨ సాయంత్రం ౫ గంటలకు ఉత్సవములో ప్రజలు పాల్గొనిరి. ప్రహ్లాదు వ్యాస్ దేవ్ గార్లు భజన పాడినతర్వాత నరేంద్రప్రసాదు శాస్త్రిగారు ఉపన్యాసమునకై నిలబడగానే ప్రజలు నరేంద్ర ముర్దాబాదు ఘోషణచేసి మీఉపన్యాసము మేము వినమని శాస్త్రిగారిని కూర్చొబెట్టిరి-తర్వాత పం- శ్రీరామశర్మ శాస్త్రిగారు గంభీరఉపన్యాసము ప్రారంభించిరి. ప్రజలు ... జయజయ ధ్వనులతో పుష్పమాలలు శాస్త్రిగారికి సమర్పించియు జయ ... చేసిరి, పిదప తర్వాత దక్షిణకేసరిగారు లేచి శ్రీరామశాస్త్రిగారి వ్యాఖ్యానమును ఖండించ ప్రారంభించిరి ప్రజలు మీయొక్క ఖండనఉపదేశము మేము వినముఅని ఘోషించినందున కేసరిగారిని కూడా ముర్దాబాదుధ్వనులతో సత్కరించిరి కేసరిగారు నోరుమూసుకొని కూర్చుండిరి- తర్వాత శాంతిపాఠము జరిగెను- సభముగిసెను-

నల్లరుమాలల స్వాగత మెందుకుజరిగెను?

స్వార్థత్యాగి ఆర్యసమాజము కార్యకర్త పం, డి-వి-స్వామిగారు తొమ్మిది సంవత్సరములనుండి నిజామాబాదులో సమాజము స్థాపించి చేసిన అపారసేవ అందరికి విదితమే-

హైదరాబాదు సత్యాగ్రహము సమాప్తి అయిన తర్వాత ఇంటర్ నేషనల్ ఆర్యన్ లీగు అధ్యక్షులును, సత్యాగ్రహ ప్రథమడిక్టేటరును మహాత్మ నారాయణస్వామిగారిద్వారాలో ౨౩ ౧౧ ౪౦ రోజున నిజామాబాదులో దయానంద అనాథాశ్రమము ఉద్ఘాటన్ సమారంభము ధ్వజారోహణము జరిపించియుండిరి-

౨౪ ౧౧ ౪౦ రోజున సాధారణసభజరిగెను- ఆసభలో అనాథాశ్రమముయొక్క నియమములు కార్యకారిణిసభ యెన్నుకొబడిరి- ఆశ్రమము ప్రధాన్ నరేంద్రప్రసాద్ ను ఉప-ప్రధాన్ పప్పు కిషన్ రావు హైకోర్టువకీలుగారు ముఖ్యఅధిష్టాత-డి వి-స్వామిగారును, మంత్రి- రామచంద్రారెడ్డిగారిని కగ్గారా యెన్నుకొబడిరి-

డి వి స్వామిగారు ఆశ్రమముకొరకుచందా వసూలుచేయుటకు బొంబాయిపోయి రు ౬౦౦-౦ లు వసూలుచేసివచ్చిగోరయొద్ద ఆశ్రమమును పెత్తి జమచేసి- స్వామిగారి ... కొరకు బ్యాంక్ లోనే ... సామానులు ఆశ్రమమునకు సంబంధించినవన్ని పనులుచేస్తూ ఆర్యసమాజము నిజామాబాద్ లోనే ఉంచుతూయుండెను- అనాథాశ్రమము ఆర్యసమాజమునకు యేమీ సంబంధములేదు పబ్లిక్ పైయుండెను- హైదరాబాదుసంస్థానపు ఆర్యప్రతినిధి సభయొక్క ప్రైవేట్ మంత్రిగారైన నరేంద్రప్రసాద్ శర్మగారు డి-వి-స్వామిగారిని ఆశ్రమము అస్తిస్థలము ప్రతినిధికేరరిజిస్టరుచేయుమని స్వామిగారు ఆర్యసమాజభవనమునకొరకు ఉపసభ ... భూమి ... తో రెండువేలరూపాయలు వసూలుచేసికొన్నయిల్లు నాకు తెలియకుండా పబ్లిక్ కు తెలియకుండా ప్రతినిధి రిజిస్టరుచేసుకున్నారు- ఈ ఆశ్రమముకూడా చేయ్యమంటున్నారు- నేను ఒప్పుకొనను పబ్లిక్ సామ్మూ పబ్లిక్ కు తెలియకుండా మీకియ్యుట నాపనికాదు- అనిచెప్పినందున అప్పటినుండి అతనిపైన లేనిపోని అపవాదములు కల్పించుకొంటూ కొత్తపాలకవర్గములో చేర్పాటుచేసి స్వామిపై ప్రజలలో అవిశ్వాసము కలిగేటట్లు ప్రచారము సాగించుచూ 'హిందుస్థాన్, పత్రిక, ఆర్యభాను ...' వ్రాతలలో ప్రకటించిరి- 'గోల్కొండ పత్రిక ౧౯-౧-౪౨' సంచికలో అవిశ్వాసప్రకటనకు గోల్కొండపత్రిక ౧౬-౨-౪౨ సంచికలో నిజామాబాద్ అసత్యవార్త అని అనాథాశ్రమము ఉపప్రధాన్ పప్పు కిషన్ రావుగారు వెంటనే జవాబిచ్చిరి,

అప్పటినుండి ఆశ్రమమును యేవిధముచేతనైనా పడగొట్టవలయునని నరేంద్రప్రసాద్ చేసినకుట్రలు అవసరమైనచో పబ్లిక్ కు కరపత్రముల ద్వారా మాపించగలము

ఇటువంటి అన్యాయము స్వామిగారిపై జరుగుటకు కారణమేమని ప్రతినిధికి పబ్లిక్ మెహాజరు పంపిరి- దానికి విచారణయేమియూ జరుగలేదు- ఆర్యసమాజము వారు డి-వి-స్వామి ఆర్యసమాజము నిజామాబాద్ కు ప్రచారకులుగారనియు లోకులు చెప్పుతుంటారుగాని నిజామాబాదుకు యెవ్వరు ప్రచారకులులేరని తీర్మానించిరి-

ప్రతినిధిమంత్రి నరేంద్రప్రసాద్ డి-వి-స్వామి ప్రతినిధికరుపున ప్రచారకులుకారని "ఆర్యభాను"లో ప్రకటించిరి- అవియట్లు యుండగా స్వామిగారు సంపాదించిన పబ్లిక్ ఆస్తిని స్వామిగారులేని సమయంలో ప్రతినిధివాండ్లు ఇట్టి అన్యాయము చేయుట మంచిదికాదనియు స్వామిగారిపై మోపిన నేరములు పబ్లికులోకి తేవలయునని ౧౪-౫-౪౨ సాయంత్రం ౭ గంటలకు దయానంద అనాథ ఆశ్రమస్థలములో చేయునిశ్చయించిది పబ్లిక్ కు (దండోరా) జాగంట వాయించి మహా తెలియపర్చిరి- స్వామిగారియొక్క ... కులో పబ్లిక్ యెవ్వరైనా యిష్టమువచ్చినట్లే తమయొక్క అభిప్రాయము వెల్లడించమని అధ్యక్షులైన పప్పు కిషన్ రావుగారు పబ్లిక్ మాచన ... పిరి-

ఈసభజరిగినట్లయితే ఆర్యసమాజము నిజామాబాద్ కార్యకర్తలయొక్క సర్వాధికారులయొక్క రహస్యకుట్రలు బయలుపడునని సభజరిగితే దంగా కొట్లాటలు జరుగునని పోలీసువారికి పోస్టుయిప్పించి పోలీసువారి సహాయ్యమును కోరిరి- సర్కిల్ ఇన్స్పెక్టరు సబ్ ఇన్స్పెక్టర్లు కొంతమందిపోలీసులు తుపాకులమందుగుండ్లతో పనుగెత్తుకుంటూవచ్చిరి- వారువచ్చేవరకు ఝాండా క్రొత్తబట్టయెక్కించిరి- సభ ఆశ్రమముస్థలములో జరుగుటకుంచిగాదు అనిచెప్పినందున శ్రీ పప్పు కిషన్ రావు హైకోర్టువకీలుగారిగృహమునందు విశాలస్థలములో జరిగెను- సుమారు ౫౦౦ మంది పాల్గొనిరి- అధ్యక్షులు స్వామిగారియొక్క సేవలో యేమైనా ఆక్షేపణలున్నవా ఉంటే తెలుపగలరు- అనిచెప్పినమతుమిచ్చిరి ఒకరు స్వామిగారిని తలచి స్వామిగారని స్వార్థంలు నిజామాబాదు ప్రజలు వారికొరకు ప్రాణములైన సమర్పించటానికి సిద్ధంగాయున్నాము- అనిచెప్పిరి అనాథాశ్రమముయొక్క క్రొత్తకార్యకర్తలుయెన్నుకొబడిరి- ఆర్యసమాజమువారు ఒక ఆంధ్రవైదిక్ ప్రచారకుని ఇట్లుచేయుట ప్రతిఆంధ్రఆర్యసోదరులకు విచారదుఃఖకరమైనసంగతియని పైకార్యకర్తలకు నల్లజండాలస్వాగతము ముర్దాబాద్ ధ్వనులుజరిగెను

(ఒక ఆర్యసమాజీ.)
నిజామాబాద్
౭-౬-౪౨

గోలకొండ పత్రిక

చిత్రభాను సం॥ర నిజ జ్యేష్ఠ శు॥ ౭ సోమవారము

అల్లరులు

మనరాష్ట్రములో ఇంచుమించు ఆరేండ్లనుండి హిందూముస్లిం అల్లరులు, వివాదాలు, ఖూనీలు లాఠీయుద్ధాలు- లూటీలు, గృహదహనములు, ఇట్టివెన్నియో నానారూపములతో దినదినాభివృద్ధిగా జరుగుచున్నవి. వీదరులోని ఘోరములు సాటిలేనట్టివి. నాందేడులోని భీభత్సము భయంకరమైనట్టిది. హైద్రాబాదుప్రధాననగరములోనే రెండుమారులు పెద్దఅల్లరులు, హత్యలు, జరిగెను- జిల్లాలలోసుమారు ముప్పైతాలూకులలో ఈ ఆరేండ్లలో అల్లరులు జరిగెనని ఈ ఆరేండ్ల జిల్లాపోలీసునివేదికల వలన తెలియవచ్చుచున్నది. ఇప్పుడునాగరకర్నూలులో శాంతముగాజరుగుచున్న ఆర్యసమాజమువారిపై అరబ్బులు కత్తులతోపడి భీభత్సముచేసి యిద్దరినిహరికిరనియు వారు చికిత్సపొందుచున్నారనియు తెలియవచ్చినది. పండిత్ నరేంద్రజీగారు ఈ సూరియిద్దరును అచ్చటిపరిస్థితులనుకనుగొందమనిపోగా వారినిఅరబ్బులు కొట్టప్రయత్నముచేయుచు రాత్రియంతయు కేకలుపెట్టి అల్లకల్లోలములుచేసిరనియు పండితుగారును అనుయాయులును రాత్రి మేడపై బంధించుకొనియుండి పగటివేళ వెళ్ళివచ్చిరనియు వార్తవచ్చెను- కాని అందెంతవరకున్నదోయని మేమింకను ప్రకటింపలేదు- ఒకదిక్కు-యిట్లుండగా ఆ సేవమయములో వీదరుజిల్లాలోని ఔరాదుసాజహానీఅనే ఒకజాగీరుగ్రామములో 3౦ యిండ్లు దుకాణములుకాల్చివేయబడెననియు ఒకరుచచ్చిరనియు పలువురకు కత్తిగాయములుతగిలెననియు వార్తవచ్చెను. ప్రభుత్వ ప్రకటనశాఖవారు ఈవిషయములో పంపినవార్త ఇదివరలో ప్రకటింపబడినది. దానినుండి వివరాలేమియు తెలియరాలేదు.

ఇదియిట్లుండ ఉర్దూపత్రికలలో ఈసాజహానీ ఘోరాలనుగూర్చి ఆర్యసమాజమువారును ఇత్తైహాదుల్ ముస్లిమీనువారును కలంయుద్ధం చేయుచున్నారు. ఇత్తైహాదువారు ఆర్యసమాజంపై నిందమోపు చున్నారు. ఆర్యసమాజంవారు ఇత్తైహాదువారే దీనికి కారణ భూతులని సూచించుచు వారిపైసవాల్ (ఛాలెంజి) చేసినారు. ఆ సవాలును ఇత్తైహాదువారు ఒప్పుకొన్నారు. ఆర్యసమాజమువారు చెప్పిన ప్రకారముకాలినగృహములన్నియుహిందువులవేనట! వాటిమధ్యన రనూళవటీలుఅను ముస్లింయిల్లు ఉన్నదట. అదికాలలేదట! దీనివలన ఇదేదో కలబలుకుకొని చేసినకార్యమని వారను చున్నారు. మరియు ఇరుపక్షాలకుచేరక మతపాక్షికవర్గములకు ప్రతికూలురగు స్వామీరామానందతీర్థగారు అచ్చటిపరిస్థితులుగనుగొని అవిచాలాభయంకరముగానున్నవనియు, వాటివిషయమై ఒకనిష్పాక్షికపబ్లికుకమిషన్ ద్వారా విచారించవలెననియు పత్రికాప్రకటనముగావించియున్నారు. మరి పలువురునాయకులు కూడా ఇదేకోరినారు. ఆర్యసమాజమువారును ఇత్తైహాదువారును ఈకోరికతో ఏకీభవించినారు- ఇక ప్రభుత్వమువారును నిష్పంచేహముగా విచారణకమిషనును ఏర్పాటుచేసి దీనికికారణమేమో కనుగొని యికముందిట్టివికాకుండా మంచిఏర్పాటులుచేయుదురుగాక!

ఇప్పుడుమనము యుద్ధముయొక్క భయంకరపరిస్థితిలో తగుల్కొన్నాము- జపానువారు మనహిందూస్థాన సరిహద్దులపై ఆవరించియున్నారు. దేశముఆపాయస్థితిలోనుండగా మనలోకొందరు మతముపేర పరస్పరరక్తపిపాసులై దేశమందలి ఐకమత్యమును నాశనమునుచేయుచుతీరని అపచారమును చేయుచున్నారు. ఇట్టివి ఒక్కక్షణమైనను సహింపరానివైయున్నవి- ఇట్టిచర్యలుజరుగకుండుటకై అపరాధముచేసినదుష్టులను వారు హిందువులుకానీ ముసల్మానులుకానీ ఇతరులకుగుణపాఠముగానుండునట్లు శిక్షింపవలసియుండును.

ఇదివరకెన్నియోమారులు ఇట్టి అల్లరులుజరిగినప్పుడు కమిషనుద్వారా విచారింపవలెనని ప్రజానాయకులు కోరియుండిరి ప్రజాసేవచేయుసంస్థలెన్నియో యీప్రకారమే తీర్మానించియుండెను. కాని అట్టిదేమియుజరుగకపోయెను ఇంతవరకుమనరాష్ట్రచరిత్రలో౪ విచారణకమిషనులు ఏర్పాటైయుండినట్లు కానవచ్చుచున్నది. ఒకటి ఇంచుమించు ౫౦ ఏండ్లక్రిందట క్లోరోఫారంకమిషను అనునది యేర్పాటైయుండెను- రెండవదిరెండేండ్లక్రిందట హైదరాబాదు జనానాప్రసవాలయములో ఒకశిశువును ఒకపిల్లిసాపాటుచేసిన సందర్భములో ఏర్పాటైయుండెను. మూడవది ఉస్మానియావిద్యాపీఠకళాశాలావిద్యార్థులు అల్లరిచేసినప్పుడు సుబ్బారావుకమిషనుఅను పేరుతో విచారణ కేర్పాటయ్యెను. నాల్గవది మెకంజీవిద్యావిధానమును ప్రవేశపెట్టుటకుపూర్వము ప్రజాభిప్రాయముకనుగొనుటకుగాను మెకంజీకమిషను ఒకటి ఏర్పాటయ్యెను. మేముయెరిగియుండినంతవరకు ఇవితప్పవేరేకమిషనులు కానరావు ఈకమిషన్ల ఫలితములుకొన్ని ప్రజలకు తెలియరాలేదు

ఉస్మానియాకళాశాల విద్యార్థుల అల్లరినివిచారించిన కమిషను ఏమితీర్పుచెప్పెనో దానిపై ఏమిచర్యగైకొనబడెనో యింతవరకెవ్వరికి తెలిసినట్లుకానరాదు- మెకంజీకమిషనుఫలితముగా ఉర్దూవిద్యావిధానము స్థిరపడిపోయెను పిల్లికమిషనుపై ఏమిచర్యగైకొనబడెనో మాకుజ్ఞాపకములేదు- ఒకపిల్లిచేసిన దురంతమునకై ఒకకమిషను ఏర్పడితే దేశాభివృద్ధికిముఖ్యాతిముఖ్యమైన హిందూముస్లింఐక్యతనుస్థిరపరచుటకై వలకమిషను యేర్పడరాదు. మనరాష్ట్రక్షేమానికి, మనరాష్ట్రాభివృద్ధికి, మనప్రభుత్వముయొక్కకీర్తిప్రతిష్ఠలకు హిందూముస్లిం ఐక్యతకన్నమించినవస్త్వింకొకటిలేదు హిందూముస్లిములు పలుపలుమారు తగవులాడుచున్నారు ఈరాష్ట్రము లో సిక్కులు, బౌద్ధులుకొద్దిగాఉన్నారు కాని క్రైస్తవులసంఖ్య బాగా పెరిగిపోతూయున్నది- వీరందరును పెలకొట్లాడలేదు ఒక్కహిందూముస్లిములేకొట్లాడవలెనా!దీనికికారణమేమి! జాడ్యలక్షణముసుబాగుగాపరీక్షించి (Diagnise) తెలుసుకొనినంతవరకు డాక్టరుచికిత్సచేయజాలడు సిదానముతెలియనిడాక్టరు మంగలివైద్యునకంటెహీనుడని యనిపించుకొనును. ఒకవ్యక్తిజాడ్యమునకేయింత తెలివితేటలు కావలెను కదా సురిసంఘములో ఒకగొప్పజాడ్యమునంభవించినది. పాపము ప్రభుత్వమువారు ఆజాడ్యమునకు మామూలిద్రావకమిస్తేపోతుందిలే అనుకొని తమకుచిత్తముగా తోచినవిధముగా చికిత్సచేయుచు వచ్చినారు. కానిజాడ్యము ముదురుచు వచ్చినది దానికారణమేమి!దానికిమంచి చికిత్సయేదైతేబాగుండును అనువిషయమును బాగావిచారించవలసిన వారైయున్నారు. జాడ్యముఒకొక్కప్పుడుబహురూపములుదాల్చి చికిత్సకులమాట వినని ప్పుడు ఒకడాక్టరుకుబదులు పలువురుడాక్టర్లుచేరి ఆలోచింతురు- అదేవిధముగా పబ్లికుకమిషను అట్టిపనిచేయును శాంతిప్రియులైనప్రజలు, ప్రజానాయకులు దీనికి తోడ్పడుదుమంటున్నారు కావునపబ్లికుకమిషనుచాలా అవసరమనిమేము భావించుచున్నాము.

ఏతాలూకాలో అల్లరులు జరుగునో ఆతాలూకాలోని శాంతికిఎవరుబాధ్యులు? ప్రభుత్వమువారు పోలీసునాకాలను, జవానులను, అధికారులను ఎందుకేర్పాటుచేసినారు. వారుప్రధానముగా శాంతిస్థాపనకై ఏర్పాటైయున్నారు. వారు శాంతిని స్థాపింపజాలనిచో మరెవ్వరు ఆపనిచేయుదురు? మాఅభిప్రాయములో తాలూకాలందు పోలీసువారును తహసీలువారును శాంతికి ప్రధానముగా బాధ్యులై యుందురు. జిల్లాప్రధానస్థలములలో తాలూకాదారున్నూ పోలీసుఅధికారులున్నూ బాధ్యులైయుందురు ఏవి జిల్లాఅధికారియుండు స్థలములలో అతడు బాధ్యుడైయుండును ఈవిధముగామేమిదివరకే అభిప్రాయమిచ్చియుంటిమి-ఇప్పుడును అదే అభిప్రాయము [illegible] యున్నాము. జాగీర్ల [illegible] మొదలు జాగీర్దారే [illegible] లడు- సంస్థానాలలోను, [illegible] రెవిన్యూ పోలీసుఅధికారులు బాధ్యులైయుండగలరు. అధికారులు తాముపాలించు ప్రదేశాల స్థితిగతులు, తమప్రాంతములోని పరిస్థితులు బాగాయెరిగియుండవలెను వారునిష్పాక్షికబుద్ధితోమంచి దిట్టతనముతో పరిపాలించిన ఇట్టిఅల్లరులుజరుగనేరవనిభావింతుము ఏస్థలములో ఇట్టిఅల్లరులుజరుగునో మొట్టమొదలు రెవిన్యూ పోలీసు ప్రధానాధికారులను బాధ్యులనుగా ప్రభుత్వమువారు శాసించివారిని అచ్చటినుండి తొలగించి వేరేవారిని ఏర్పాటుచేసి విచారణలు చేయించవలెను.

మొత్తముపై ఈసమస్యచాలా ముఖ్యమైనట్టిది. దీనినివ్యాపించకుండా చూచుకొనవలెను. హిందూముస్లిములు పరస్పరప్రేమతో వర్తించుకొనుటకై ఏర్పాట్లనుచేయుట అసంభవముగుపనికానేరదు ఇకముందిట్టివి జరుగకుండా ఒకేమారు ఒకకమీషను ఏర్పాటుజేసి ప్రజలయొక్కయు, వారి ప్రతినిధుల యొక్కయు, నాయకులయొక్కయు, సంస్థలయొక్కయు అభిప్రాయమును తీసుకొని ప్రభుత్వమువారు అటుపైతమకు ఉచితము ఉత్తమము అనితోచినఏర్పాట్లనుచేసినచో దేశము శాంతియుతమై సుఖపడగలదని తలతుము. మాఅభిప్రాయము సరికాకపోవచ్చును మాఆలోచన తప్పుగాఉండవచ్చును అట్లయితే ఏదియుత్తమమో దానినే ప్రభుత్వమువారవలంబింతురుగాక ఇకముందు అల్లరులు జరుగకుండా చేసిన అదే అందరికిని సంతోషమును కలిగించునదైయుండును

ఏ-ఆర్-పీ-కిగాను టెలిఫోనుల అవసరం చాలాఎక్కువైంది- అందుచేతఇకముందు కొత్తగా టెలిఫోనులు ఎవరియింటిలోను ఏర్పాటుచేయ బోమని హైద్రాబాదు ప్రభుత్వంవారు ప్రకటించుచున్నారు.

పంజాబులో మతసామరస్యము

పంజాబు ప్రధానిగారి ప్రశంస

జూను౧౯వతేది సాయంత్రం లాహోరులో పంజాబుమంత్రివర్గపక్షము సమావేశముజరిగినది- యుద్ధముజరిగినంతకాలము పంజాబులోసాంఘిక సామరస్యముండవలెనని ఒకతీర్మానమును అందరుచేసిరి- "సాంఘిక సామరస్యసంధి," సమావేశానికి సుమారు౧౬౦మందిసభ్యులునుసర్ మనోహర్ లాల్ గారుతప్ప మిగతమంత్రులును హాజరైరి.

తీర్మానమునువిశదీకరించుచు సర్ సికందర్ హయాత్ ఖాన్ గారు సుమారుఒకగంటసేపుమాట్లాడిరి ఈతీర్మానములోనిషరతులను అమలుజరుపుటకు అవసరమయితే ఇంకాచర్యలుతీసుకొనుటకు సమావేశమువారుహయాత్ ఖాన్ గారికిఅధికారమిచ్చిరి- "సాంఘిక సామరస్యసంధి." వలన పంజాబులోనివసించు అన్నిమతాలవారికిని న్యాయముజరిపేటట్లుచేయబడినదని అనుచున్నారు.

పంజాబు రాజకీయాలలో ఈఅభివృద్ధిజరిగినందుకు రాజకీయపరిశీలకులుదీనికి ప్రాముఖ్యతనాపాదించి ఇదిఇంకాపెద్దరాజకీయసమస్యల పరిష్కారానికి తోడ్పడునని నమ్ముచున్నారు

మంత్రివర్గపక్షసమావేశంలో సర్ సికందర్ గారునొాదించిన ప్రణాళికపట్ల తమ ఆమోదము తెలుపుచు పంజాబులోనియూనియనిస్టు పార్టీలోని సుమారు౧౫మంది ప్రముఖసభ్యులు ఒక ప్రకటనచేసిరి-

ప్రధానమంత్రిప్రకటనకు ఆమోదము తెలుపుచుపంజాబుఅసెంబ్లీలోని ఎనిమిదిమంది సిక్కుసభ్యులుపత్రికా ప్రకటనచేసిరి

వీరయశ్వంతరావు జోషీగారి సన్మాన దినము

ఊరజూను హిందూస్థానమందంతటను" వీరయశ్వంతరావుగారి సన్మాన దినము" జరుపబడెను

ఈదిగువముఖ్యస్థానములనుండి "జోషీగారిని ప్రశంసించుచు వారిఆయురారోగ్యములకై పరమాత్ముని ప్రార్థించుచు, ప్రభుత్వమువారిని వారినివిడుదలచేయమని కోరుచు" [illegible] అసంతోషమును మాపుటకై కోరమనిరి.

నాందేడ్ -రావుబహదురుభోశే గారి అధ్యక్షతలో ఒకసభజరిగెను-సభవారిట్లు తీర్మానించిరి.

"[illegible] ప్రాంతీయహిందూమహాసభాపక్షమున జరుపబడిన ఈబహిరంగసభ హృదయపూర్వకముగా జూనునెల సంస్థానమంతటను జోషీ సన్మానదినముజరుపబడవలెనని హిందూప్రజామండలివారినిశ్చయమును ప్రశంసించుచున్నది. వీరయశ్వంతరావు జోషీగారికి శిక్షవిధించి జైలులోమామూలుఖైదీగాచూచుచున్న పద్ధతిని ఖండించుచున్నారు" అనువారిట్లు తీర్మానించియున్నారు-

నాగపూర్ -శ్రీ భా-వే- అడ్వొకేట్ గారి అధ్యక్షతన ఒకబహిరంగసభజరిగెను-శ్రీయుత వి-భా-దేశ్పాండేగారు జోషీగారి త్యాగమును ప్రశంసించి వారివిడుదలకై నైజాం ప్రభుత్వమువారినికోరిరి

కాంగ్రేసుప్రాంతీయసభవారు తీర్మానించినట్లు తీర్మానించినతరువాత సభముగిసెను-

ఢిల్లీ -ఢిల్లీలోకూడ ఒక బహిరంగసభజరిగెను-కాంగ్రేసుప్రాంతీయ సభవారు తీర్మానించినట్లు తీర్మానించి జోషీగారికికనీసము బ్రిటిష్ఇండియా "ఏ" క్లాసు ఖైదీలకొసంగినసౌకర్యములైన యిమ్మని నైజాం ప్రభుత్వమువారిని కోరిరి,

హైద్రాబాదు సుందరభవనములో హిందూప్రజామండలి కేంద్రసమితిసభ్యుల ఒకటూనవాదం సభకుసమ్మతిలభించవందున కొందరుఅభిమానులుచేరి జోషీగారిఆయురారోగ్యములకై పరమాత్ముని ప్రార్థించిరి.

సీతారాంబాగు ఆర్యసమాజమువారు తమవార్షికోత్సవసందర్భమున "ఏ" క్లాసు ఖైదీలకిచ్చు సౌకర్యములు జోషీగారికొసంగమని ప్రభుత్వమువారినికోరిరి.

ధూళపేట హిందీపాఠశాలవారు, పాఠశాల తృతీయవార్షికోత్సవ సందర్భమున జోషీగారి త్యాగమునుప్రశంసించి వారికిబ్రిటిష్ఇండియాలో 'ఏ' క్లాసుఖైదీలకిచ్చుసౌకర్యములనివ్వమని ప్రభుత్వమువారిని కోరిరి

సంస్థానమందలి సమస్త శాఖలనుండియు తీర్మానములు పంపబడినవి.

కాంగ్రెసు కార్యసమితిసమావేశము

కాంగ్రెసుకార్యసమితిసమావేశము జూలై౫వ తేదిప్రాంతములో సమావేశ పరచబడునని తెలియవచ్చుచున్నది.

ఔరాదు షాజహానీ ఘోరాలనుగూర్చి ఆర్యసమాజాభిప్రాయము

ఇత్తైహాదుల్ ముస్లిమీనువారు పత్రికలలో షాజహానీ ఘోరాలనుగూర్చి ప్రకటించినవార్తలలో ఆర్యసమాజంవారే యీఅల్లరులకు కారణమని తెలిపిరి అందుపై పండిత్ నరేంద్రజీగారిటు ప్రకటించినారు

"ఇత్తైహాదువారివార్త సంపూర్ణముగా అబద్ధము-యథార్థముపై వారుపర్దాసుకప్పినారు- ఒక నిష్పాక్షికకమిషన్ ఎదుట వారుచెప్పేమాటలను నిరూపించుకునగాక-ఇత్తైహాదువారు చేయుచున్న దుర్మార్గాలను గూర్చి ఆర్యసమాజము వద్ద కావలసినన్ని నిదర్శనాలున్నవి- అవన్నీ కమిషన్ ముందుపెట్టి నిరూపింతుమని ఛాలెంజ్ చేయుచున్నాము- ఈసవాలును ఇత్తైహాదువారొప్పుకొంటారా? ముసల్మానులపై గంధ [illegible] ఆర్యసమాజమువారిహిందువులు షాజహానీ గ్రామంలో వేసిరనిఇత్తైహాదువారన్నారు-పోలీసువారు ఇదినివిచారించుకొన్నారు- ముసల్మానులు తామే అట్టిఅసిడును తెచ్చుకొనిదానిమీదచల్లుకొని ఈఅపూయిత్యంచేసి వారని పోలీసురికార్డులో సిద్ధమైనది-దానికేమంటారు? ఈఅల్లరిలోనూరకలయిండ్లుకూడా కాలిపోయినాయి- [illegible] దుకాణాలమధ్య రసూల్ పటేలుదుకాణం కాలకుండా సురక్షితంగానుండి హిందువులఇండ్లును దుకాణాలను ముసల్మానులు ఎట్లుప్రత్యేకించి కాల్చినారో అదేచెప్పుచున్నది హిందువులుఅల్లరుల భయంతో తమధనమానాలను కాపాడుకొంటున్నారని ఇత్తైహాదువారుచెప్పినవారు-ఇంతకంటే మించినఅబద్ధమింకొకటిలేదు-ప్రభుత్వంవారు కమిషను ఏర్పాటుచేస్తే ఆర్యసమాజంవారు యథార్థమంతయు రుజువుచేయసిద్ధముగా ఉన్నారు- ఈ సాజహానీ అల్లరులలో [illegible] ఇత్తైహాదుల ముస్లిమీను [illegible] పట్టుబడి నారు-దాన్నిబట్టి యథార్థమును గ్రహించవచ్చును- వేమ్నూరు, హింగోలీ, బస్మత్ నగరు, జాల్నా, నాగరకర్నూలులలో ముసల్మానులుచేసిన దుశ్చర్యలుమాత్రము ఇదివరకే అల్లరులకుకొని చేసిన భీభత్సాలని తెలియవచ్చును."

సూర్యాపేట

చ కితముర్దాదు ౧౫-౧౩౫౧ఫ.

నేడుఆంధ్రజనసంఘ కార్యాలయమున శ్రీయుత కోదాటి నారాయణరావుగారు బి-ఏ అధ్యక్షతనుతాలూకా సంఘకార్యనిర్వాహక సభ్యుల సమావేశమై యీక్రిందితీర్మానములనేకగ్రీవముగా ఆమోదించినారు- శ్రీ డి-హెచ్ దేశాయిగారివిచారగ్రస్తులు మరణవార్తవిని వారి కుటుంబమునకు హృదయపూర్వకమగు సానుభూతినిప్రకటించుచున్నారు- త్యాగమూర్తులగు శ్రీత్రివేదులు యీపరిస్థితులందు డిటిన్యూగా నిర్బంధింపబడి అధికారులఅనాదరణకు పాత్రులగుటచేత ఇట్టినర్ణయమునకు కారణమయ్యెనో దీనిగురించియిటీవలనాయకులుచేసిన ప్రకటనతోమేము ఏకీభవించుచు శీఘ్రముగా ప్రభుత్వమువారినిబహిరంగవిచారణ చేయవలసినదని కోరుచున్నాము-ఇటీవలధర్మవరం ఆంధ్రమహాసభసమావేశానంతరంనాయకులలో కలిగినభేద అభిప్రాయాలుచీలికలకుతావొసంగి కలుగబడినప్రతిష్టంభన దేశాభివృద్ధికాయకమునితలంచుచు యిట్టివిషమపరిస్థితులుశీఘ్రముగాతొలగించి దేశమునకు నిర్మాణకార్యక్రమమును సూచించగలరని ఆంధ్రనాయకులనుకోరుచున్నాము

ప్రస్తుతకాలపరిస్థితులు చాలహీనముగాపరిణమించుచున్నందున మగవారికష్టనష్టసంభవించినందువలన తాలూకాయందు అన్నిప్రాంతములందలి పరిస్థితులనుగురించిన ఒకనివేదికను వివరముగా తయారుచేసినశీఘ్రముగా పత్రికాముఖమున ప్రకటించుటకు ఉభయకార్యదర్శులు కోరబడుచున్నారు-పట్వారీనుగురించిన ఆవ్యాశిక్షక తనుఅధికారులకు తెల్పకొనుటకుగాను గ్రామపట్టిసంఘములకు శీఘ్రముగాఉత్తర్వులను జారీచేయుట అత్యావశ్యకము- ఈతాలూకాలో నేరడిపోస్టాఫీసుండి ఉచితముగానీదరైతులకు విడివిగాపంచుటకు కోరబడయును- అందుకుతగినశ్రద్ధతీసుకొనుటకు మాసమంత్రరావు కార్యదర్శిగారిని సుబ్బారావుగారిని కోరనైనది-

యుద్ధమధ్య బ్రిటిషువారు ఇండియాను వదలరు

గాంధిమహాత్మునికి క్రిప్సుగారి జవాబు

[illegible]

పాకిస్థానుసమస్య

[illegible]

దేశరక్షణసమస్య

[illegible]

మిక్కుటమైన వడ్డీ

(ఉ-బి-)

[illegible]

జోధపూరుకు మహాత్ముని దూత

[illegible]

ప్రకటన

[illegible]

టాన్కాయగారు

[illegible]

హైద్రాబాదుబజారుధరలు

[illegible]

మ. ష. వ. నిజాంస్టేట్ రైల్వే

నోటీసు

సుబర్బన్ రైళ్లలో యం- జి- ప్యాసింజరుల రాకపోకలకాలములలో మార్పులు

25 జూన్ 1942 గురువారమునుండి సుబర్బన్ యం జి- ప్యాసింజరు బండ్ల రాకపోకల [illegible]

నెం 31 అప్ మరియు 32డౌన్ ప్యాసింజరులు [illegible] నెం.32 డౌన్ ప్యాసింజరు [illegible]

32 ప్యాసింజర్		కాం. ని
హైద్రాబాదు యం- జి-	పో	17-05
సికిందరాబాదు	రా	17-35
	పో	17-55
బొలారం	పో	18-29
మేడ్చల్	పో	18-46

31 ప్యాసింజర్		కాం. ని.
సికింద్రాబాదు	రా	8-30
	పో	8-51
హైద్రాబాదు	రా	9-12

తరువాత మార్పులేదు

సుబర్బన్ రైళ్లు నెం 4 మరియు 7లు మేడిచల్ వరకుపోయి [illegible] నడచును

S 4		
బొలారం	పో	7-50
మేడిచల్	రా	8.34

S 7		
మేడిచల్	పో	8.46
బొలారం	పో	9.09
సికింద్రాబాదు	రా	9 41
	పో	9 51
[illegible]		10.00
హైద్రాబాదుయం జి	రా	10.06

25 జూన్ 1942 నుండి సుబర్బన్ రైళ్ళు నెం 30 మరియు 27 బొలారం మరియు సికింద్ [illegible] నడచుట రద్దుచేయబడును

S 30		
	మార్పులేదు	
బొలారం	రా	13.44
	ఆగిపోవును	

S 27		
	[illegible]	
బొలారం	పో	20.11
సికింద్రాబాదు	రా	20-40
	ఆగిపోవును	


పూర్తి రాకపోకల కాలములకు స్టేషన్లలోయున్న [illegible] చూడుడి


సికింద్రాబాదు-దక్కన్ ది 17 జూన్ 1942 — ఆర్. హైదరీ, ఆక్టింగ్ చీఫ్ ట్రాన్స్పోర్టేషన్ సూపరింటెండెంటు

నోటీసు

ఇందుమూలముగా అందరకు తెలియజేయుటయేమనగా 1 జూలై 1942నుండి [illegible] మరియు [illegible] మధ్య పార్సిల్ సర్వీసు రద్దుచేయబడును

మ. ష. వ నిజాంస్టేట్ రైల్వే





[illegible]

వీర్యస్తంభనరసాయనము

5 గంటలువీర్యముఆపును

[illegible] ... 40 దినములకు ఒక డబ్బి రు 5-0-0 ... 0-8-0 [illegible]

[illegible]

డాక్టర్ రత్నం అండ్ సన్సు మెడికల్ హాల్ 252 బి. పటకపేట హైద్రాబాదు దక్కన్

రాజాబహద్దరు జీవితచరిత్ర

రాజాబహద్దరు వేంకటరామారెడ్డి జీవితచరిత్ర సురవరము ప్రతాపరెడ్డిగారు రచించినారు. అది పెద్దగ్రంథము. అందు ౧౦ పటాలవరకున్నవి. అందు చాలా వినోదకరమగు అంశాలున్నవి. మరియు ౭౦ ఏండ్లనుండియు హైద్రాబాదులోని సాంఘిక దేశకాలపరిస్థితులు కూడా వర్ణింపబడినవి. ఒకవిధముగా హైద్రాబాదు రాజ్య చరిత్రలోని ముఖ్యాంశము లిందున్నవి. ఇట్టి చరిత్ర ఇంతవరకు తెనుగు సాహిత్యములోనే లేదనవచ్చును. దీనిక్రయం ౬ అణాలుమాత్రమే. (పోస్టుప్రతి ౧-౨ అణాలు) అభిలాషులు ప్రిన్సిపాల్ బాలికలఉన్నతపాఠశాల, నారాయణగూడ హైద్రాబాదుదక్కన్ అను విలాసా నికివ్రాసి తెప్పించుకొనగలరు.

జోధపూరు దర్బారు వైఖరి- నెహ్రూగారి ప్రకటన

పండిత జవహర్లాలు నెహ్రూగారు జోధపూరు సంస్థానములో పరిస్థితినిగురించి ఒకప్రకటన గావించినారు- "సంపూర్ణస్వాతంత్ర్యము కావలెనను మాకోరిక యొక్క ఉపుడు సాధ్యముగుకోరిక- ఎందుకనగా భారతదేశములో ప్రజాసంఘటనలను అంతమొందించుటకు మరొకమార్గమే లేదు" అని జవహర్లాలుగారు అందులో చెప్పినారు-జోధపూరుసంస్థానాధికారులు ఆసంస్థానమందులోకపరిషత్తును పీడించుటకు పెద్దప్రయత్నము నారంభించినారు-౧౯౩౮లో మార్వారులోకపరిషత్తు ప్రారంభించబడెను- దీనికాయకర్త్యమున అనివిధములైనజాగీరుల అక్రమపన్నులను తొలగించుకొనుటకు ప్రజోద్యమమువికసించెను-లోకపరిషత్తుయొక్క లక్ష్యము బాధ్యతాయుతప్రభుత్వము కాని వాస్తవముగావది ప్రజలనుండిజాగీరుదారులచే వసూలుచేయబడుచున్న నానావిధములైనపన్నుల భారమును తొలగించుటకై శ్రద్ధవహించుచుండెను- వాటిలోకొన్ని శాసనవిరుద్ధములనికూడ న్యాయస్థానములు తీర్పులనిచ్చినవి-ఇందువల్ల ఈపరిషత్తుపై జాగీరుదారులకు వైరమేర్పడెను- అంతటప్రభుత్వము వారు ఆసంఘమును శాసనవిరుద్ధసంఘమని ప్రకటించి దానిసభ్యులనేకులను జైళ్లలోత్రోసిరి- అయినను పరిషత్తు తనపని సాగించుచునేయుండెను- తర్వాతప్రభుత్వముతో కొంత సమాధానపడెను- తర్వాతజరిగిన మునిసిపాలిటీ సంఘపు ఎన్నికలలో పరిషత్తుసభ్యులు ఎక్కువమందిగెలిచిరి- ఈవిధముగాజరిగినసంగతిని తెలిపిజవహర్లాలుగారు ఇట్లు తెలిపినారు:

"మరలపరిషత్తుప్రజలను బలవంతపువసూళ్ళనుండిరక్షించుటకుయత్నించగా అనిసంస్థానాధికారుల ద్వేషమునకు గురియయ్యెను-ఈఅక్రమపువసూళ్ళను ప్రభుత్వమువారిచేతొలగింపచేయుటకై చేసినయత్నములన్నియు నిష్ఫలములైనవి- ఈవిషయములనుగురించి చర్చించుటకై అనరిషత్తునాయకునికి మహారాజాగారు దర్శనమైనను ఒసగనిష్టపడలేదు. మరలఫైన్ జారాయణ్ వ్యాసుగారును వారిమిత్రులనేకులును జైలులో నున్నారు-సంస్థానాధికారులు ప్రజాస్వామికవ్యవస్థపై చేయుయుద్ధమును పూర్ణశక్తితో సంస్థానప్రజలపై చేయుచున్నారు-

"ఈసంఘటనలు చిన్నవైనను భారతదేశములో బ్రిటిషుప్రభుత్వ లక్షణమును అడిపనిచేయుచున్న విధమును బయటపెట్టుచున్నవి-ఆప్రభుత్వము సంస్కరణ ప్రయత్నములనన్నిటిని ప్రతిఘటించుచు చిన్నసంస్థానాధిపతులనుపయోగించుచున్నది. అనేకములైనపన్నులు శాసనవిరుద్ధములని న్యాయస్థానములవారు చేసినతీర్పులైనను అమలుపరచుటలేదు-ఇదిచాలఅసాధారణపరిస్థితియే- ఇట్టిహాయామున ఓర్పుకొనవలసినవారలయెడ అందరును ఆదరమువహించుటకగును"

చందాదారులకు మనవి

మాచందాదారులు జాబులు వ్రాయునప్పుడు చందానెంబరు తెలుపుటలేదు, తమచందానెంబరు తమ విలాసమునకు పైనయుండును. పైకాగిదము ఓంచునప్పుడు గమనించి తెలుపగలరు-

మేనేజరు, గోలకొండపత్రిక

గాంధిమహాత్ముని నూతనభావముల వ్యాఖ్యానము

అమెరికనులతో మహాత్ముని సంభాషణ

గాంధిమహాత్మునివద్దకు ఈమధ్య కొందరు అమెరికనులు పోయి మాట్లాడిరి- వారిప్రశ్నలకు గాంధిమహాత్ముడు సమాధానమిచ్చినపుడు వారి నూతనభావములను వ్యాఖ్యానము చేసినట్లైనది-

బ్రిటిషువారిని భారతదేశమునుండి వెళ్లిపొమ్మనుమాటను వ్యాఖ్యానించుచు మహాత్ముడిట్లు చెప్పెను;

"జపానువారు ప్రవేశించకముందే భారతదేశము దుమ్ముధూళి చేయబడుచు అవమానించబడుచున్నది-ఇది భారతదేశ రక్షణకొరకుగాదు. ఎవరిరక్షణకొరకో ఏమో ఎవరికివి తెలియదు-అందుచేతనే నాహృదయము నేను నిష్కపటమైనకోరికనుకోరుటకు నిశ్చయించుకొంటిని: "మీరుభారతదేశము వదలిపోయినట్లయిన నమ్ముదుగ్రహించినట్లే. స్వాతంత్ర్యవాయువులను నమ్ముల చిల్పించుము- మాకందువల్ల విడుదలపొందిన బానిసలవలెనట్లు ఊపిరాడక పోయిననుసరే- కాని ఇప్పటికపటనాటకమునుమాత్రము అంతము కావలెనని నాకోరిక"

వారలుభారతీయ వస్త్రాదిచే వెళ్లిపోవలెనని నేనుకోరుచుండుటలేదు- పరిస్థితులుఅవిధముగ త్రోసికొనివచ్చినపుడు అదెట్లుపోవలెనని కూడనాకోరిక కాదు- వారలుఅత్మక్షేమముచింతనతోనే ఆత్మప్రతిష్ఠకొరకే వెళ్ళిపోవలెనని నాకోరిక......ఇందులో ఆచరణసాధనము కానిదేదియులేదు-దుస్తరములైనచిక్కులేవిగాని లేవు-నేనుఇపుడు చేసినదంతయు కేవలము న్యాయము చేసినట్లగునని ఈవిధముగకోరినాను- ఇద్రిటిషువారిక్రొత్తవిధానముగ మనకుగాక వారలు భౌతికవిషయములలో సాహసించుటకు వెనుదీయనట్లైనైతికవిషయములలోకూడ సాహసించిరేదు భారతదేశమునకోరినను కోరకున్నను భారతదేశము స్వతంత్రదేశమని ప్రకటించుదురుగాక"

ఈమాటలకు చివరకి మహాత్మునితో మాట్లాడుచుండిన... కొంచెముకోపముతో లేచిపడి "భారతదేశము స్వతంత్రదేశమని ఎవరితో చెప్పవలెనని"- మహాత్ముడు క్షణమైనను సంకోచించక "ప్రపంచముతో" అనిరి-అప్పుడు "ఆప్రయత్నముగా భారతదేశములో సేనలుండగను-వీలగునంత త్వరలో మూటముల్లెకట్టుకొని అంగ్లేయులు పోదురు-లేదా యుద్ధాంతమునందే పోయెదరని వారు ప్రకటించవచ్చును-కాని యీలోపల అమెరికాయందు డియాసుండిసహాయముకోరుననియు పన్నులవేసనియు క్రొత్తవారిని సేనలో చేర్చుమనియు ఇండియా దేశము మనఃపూర్తిగా యిచ్చునదిగాక కోరుదుకోరమనియు ప్రకటించవచ్చును- కిమ్ముటఇండియా కేమిసంభవించినసరియే బ్రిటిషుపరిపాలనమంతటితో నంతరించును" అని మహాత్ముడు చెప్పెను-

అమెరికాచేయదగినపని

మాకోరికనుబలపరచుటకు అమెరికా ఏమిచేయగలుగునని చాప్లిన్‌గారు ప్రశ్నించగా మహాత్ముడిట్లుచెప్పెను- "మాకోరిక నిస్సంకోచముగా న్యాయమనిఒప్పుకుంటే మాకోరికలనుతీర్చుటకు అమెరికా ఇంగ్లండునుఒకవస్తువిధించవచ్చును-పాటకునికిదిచ్చివ్వవాడు తమకిష్టమగుకీర్తన పాడించవచ్చును- మిత్రమండలిఉద్యమములో అమెరికాప్రధానభాగస్వామి అయినదికనుక బ్రిటిషువారినేరములో కూడఅమెరికాభాగస్వామియైనది-ప్రపంచములోని సౌభాగ్య నిలయమగు ఒకభాగమునుతమక్రింద నుంచుకొన్నంతవరకు అతిపురాతనమగుజాతిని పరాధీనతలోనుంచినంతవరకు నాజీపక్షమునకంటె మైత్రికమగా తమపక్షమున్నతస్థితిలోనున్నారని చెప్పుకొనుటకు మిత్రమండలికిలేదు-

అమెరికాసేనలు భారతదేశ సాహాయ్యమునకై ఇండియాలోవచ్చియుండుటనుగూర్చి మహాత్ముడిట్లు చెప్పెను "అదిచెడ్డపని- ఎందుకనగా అదిబలవంతముగా భారతదేశపు తలమీదత్రోయుట-అసేనలిచటనున్నది భారతదేశముయొక్క కోరికచేగాని ప్రార్థనచేగానికాదు- ఈయుద్ధములోకి ఈడ్వబడుటకుముందు మమ్ములనడిగియుండలేకపోవుట చాలును మాకుకలమంటపుట్టించుటకు ప్రెసిడెంటుగారుతమ కార్యనిర్వాహకవర్గముసైనను అడిగియుండుననుకొనకున్నను దక్కనులేదు.ఆదిమొదటిలక్ష్యము-అమెరికాసేనను తెచ్చిపెట్టుటయనునది మాకుతీక్రతాటినింకను పెంచుటయేయని నాతలంపు"

సజీవులకు చచ్చినవారల అవయవాల మార్పుట

అనేక సంవత్సరములనుండి ఒకరినెత్తురును మరియొకరికిని, ఒకరిలో లంపు మరి యొకరికిని చేర్చు పద్ధతి వాడుకలోనుండుట అందరెరిగినదే-ఇపుడు తెలియవచ్చినవిశేషమేమనగా రష్యాలో డాక్టరులు అంటువ్యాధులులేకుండ మరణించినవారల నెత్తురులు, ఇతరశరీరభాగములనుతీసి అవసరమైన సజీవుల శరీరములలో చేర్చగలుగుచున్నారు- కంటిలో కాచబింబముఎవరికిగాని స్వచ్ఛతలేకుండపోయినపుడుచూడుటుండదు- ఈలోపమునుబ్రిటను జర్మనీమున్నగుఇతరదేశాలలో ఆరోగ్యవంతులగు ఇతరుల కాచబింబములను తెచ్చి అతికించిపోగొట్టుచుండిరి-కాని సజీవు కండ్లకాచబింబములు సులభముగా దొరకవుగదా. అందువల్లరష్యాలో ఆరోగ్యముగానుండి మరణించినవారల శవమునుండి ఈకాచబింబములనుతీసి అమర్చుచున్నారు-పొపులంగులమున కంటెకక్కువ వ్యాసరేక కొంతగలిగినంతమాత్రపు కలయాకారభాగము శవముల నుండితొలగించి అవసరమైన వారి కంట అతికించుచున్నారు- ఇదిచాలాబాగుగా చేయుచున్నారట-

గ్రంథాలయజప్తి

(స్వ-వి) గద్వాల

మాగద్వాలసంస్థానములో కేమాద్రిఅనేఅతడు పుస్తకాలమ్మి జీవించువాడు- అతనివద్ద "హిట్లర్ క్యాబాజైహై" అనేపుస్తకాలునిషిద్ధము కొనుకున్నను పోలీసుజప్తిచేసుకొని పోయినారు- "ప్రతాపరెడ్డికథలు" అనేపుస్తకాలు కూడా జప్తిచేసుకొన్నారు. ఎర్రరంగులతో భయంకరంగా అట్టలుముద్రించిన నమ్మాక్యారకంపెనీవారు అపచారంచేసినారనవలెను-పోలీసువారికి తెలుసురాదాయె- అడిగి తెలుసుకొనే ఓపికకూడాలేదాయె- తెలియదు కట్టబట్టచూపించినట్లుగా గ్రంథాలనుఎర్రరంగులతో ఎందుకు ముద్రించవలెను? అయ్యా పోలీసయ్యగారూ ఈరెండుగ్రంథాలు నిషిద్ధమైనవికావయ్యా అంటేవారు చెవిటివారివలెవినిపించుకొనకపోయిరి. దేవరద్ద ఫిర్యాదుచేయండిఅంటే చుకఆనిదబాయించినారు- తెనుగుగ్రంథాలను జప్తిచేసేటపుడు మానుం తెలంగీకాస్తోమాస్తోవడికేవారిని నియమించరాదా? ఇట్లైతే యింకెక్కడి తెలంగీ గ్రంథాలనుఎవరుకొంటారు-జప్తిఅయినవి వెనకకు జనులుబెదరిపోతారు. సాంఘికప్రతాపరెడ్డికథలు కూడానిషిద్ధమైనవేనా? హిట్లరుదుర్మార్గుడను అనివ్రాసిన గ్రంథముకూడా నిషిద్ధమేనా? మా సంస్థానాధికారులుదయచేసి పోలీసువారిచే న్యాయమును ప్రసాదింపవలెను-

ఐకమత్యమునకు ముందు స్వాతంత్ర్యావసరము

గాంధిమహాత్ముని వివరణ

వదరాసుదగు "హిందూ" పత్రికయొక్క ప్రతినిధి జూను ౧౨వ తేదిన గాంధిమహాత్ముని దర్శించి – ఇదివరకు తాము అనేక సంవత్సరములనుండి పోయినవారముకూడ హిందూముసల్మానుల ఐకమత్యము లేనిది స్వరాజ్యము లేదని చెప్పియుండి ఇప్పుడు స్వాతంత్ర్యానంతరము భిన్నమతస్థుల ఐకమత్యము కుదరగలదని చెప్పుట ఎందువలన అని అడిగినాడు – దానికి మహాత్ముడిట్లు సమాధాన మిచ్చినాడు –

"కాలము కృపాళువైనమిత్రము, భేషజము అని చెప్పినట్లే నిర్దాక్షిణ్యుడైన శత్రువనికూడ చెప్పవలెను – హిందూముసల్మానుల ఐకమత్యము కై ఉదకాలమునుండి కృషిచేయుచున్న వారలకు ... కడనని చెప్పుకొందును – నేడుకూడ నేనట్టి వారలలో నొకడనైయున్నాను – ఐకమత్యసిద్ధికై ప్రతివాదును నేనుపైతము మనస్ఫూర్తిగా చేసిన ప్రతిప్రయత్నము కూడ కేవలము అపజయముపొందుటమాత్రమే గాక నాపై ముసల్మానుల పదభ్రాయముతప్పి కొన్ని ముసల్మాను పత్రికలలో నన్ను భారతదేశములో ఇస్లాంమతానికి ఇంతకంటె గొప్పశత్రువు లేడనుచుండునంతదూరము వచ్చినది – ఇదియెందు ల్లనాయని చేయుచుపోయుచుంటిని – దీనికి కారణముగ మూడుశక్తి ఒకటి కావలెనని బుద్ధిపూర్వకముగ గానున్నను, ఐకమత్యము కుదరకపోయెను, అను దానినితప్ప మరిదేనిని నేను చెప్పలేకున్నాను – కావున ఎంతయిష్టము లేకున్నను నేను భారతదేశములో బ్రిటిషువారధికారము అంతమొందగానే యిరువర్గములవారలును మిత్రులగుదురనునిశ్చయమునకు వచ్చితిని – స్వాతంత్ర్యము కాంగ్రెసుకుముస్లిములీగుకును ప్రప్రథమలక్ష్యమైనచో ఎట్టిసమాధానము కుదుర్చుకొనవలసిన అవసరము లేకుండానే అందరునుకలిసి దాస్యవిమోచనకై కృషిచేసెదరు –

"దాస్యము పోయినతర్వాత ఆరెండుసంస్థలే గాకుండ అన్ని పార్టీలును ఒకటిగచేరి భారతదేశముయొక్క స్వభావమునకు తగినజాతీయప్రభుత్వము నేర్పాటుచేయుటకై స్వాతంత్ర్యము సాధ్యమైనంతసంపూర్ణముగవినియోగించుకొనుట తమ కందరికిని వీలుకలుగును – ఆప్రభుత్వమునకు పేరేమిపెట్టినను నాకుచింతలేదు – అదియేదైనను అతిస్థిరముగనుండవలెననియు జనులందరికి సంపూర్ణప్రతినిధిగనుండవలెను – అదిస్థిరముగనుండవలెననియు, ప్రజాసంకల్పము దానికి ఆధారముగనుండవలెననియు, అదిపూర్తిగాదౌర్జన్యరహితమైయుండవలెను – ఎట్లయినను నాకొప్పు యూరోపులోనుండునంతవరకుకూడ నేను ఆలక్ష్యము సిద్ధించుకొరకే యత్నించుచుందును ఎందుకనగా అహింసతుల్యముయొక్క నిది మానవులకు సుఖము ఉండునని నాకు కనిపించదు – దినదినము మనము హింసయొక్క నిష్ఫలత్వమును చూచుచున్నాము – ఈ అవివేకమైన పరస్పరహత్యాకాండలట్లే జరుగుచున్నచో మానవునికి రక్షలేదు"

సుభాష్ చంద్రబోసుగారు

సుభాష్ చంద్రబోసుగారు ఇటీవల హిట్లరుతోను ముసోలినితోను కలిసిసంభాషించి ఇప్పుడు బర్లేనియోకు చేరినట్లు అందనుకు జూను ౧౮వ తేదిన వచ్చినసమాచారమునుబట్టి తెలియుచున్నదని మదరాసుదగు "హిందూ" పత్రికయొక్క బొంబాయివిలేఖరి తెలిపినాడు –

సరిహద్దురాష్ట్రములో కాంగ్రెసు పనియెడ ప్రభుత్వ వైఖరి

ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ గారు ఈ క్రింది ప్రకటన గావించినారు –

"పోయినరెండేండ్ల నుండి మేము సరిహద్దు రాష్ట్రగ్రామాలలో కేవలము శాంతమైనట్టి కారుణ్యప్రధానమైన నిర్మాణకార్యక్రమమును మాత్రమే చేయుచున్నాము – మేము ఒక్కొక్క గ్రామానికి పోయి జనులకు అన్ని పరిస్థితులలో కూడ ప్రాణములు పోయినను శాంతముగానుండవలెనని బోధించితిమి – ఊళ్ళలో కలతని కాపాడుటకు అన్నవస్త్రములవిషయములో గ్రామములు స్వాధీనములు కాకుండ చేయుటయు మా కృషియొక్క ఆశయమై యుండెను ప్రభుత్వము వారు ఈపనికే విఘ్నము కలిగించుచుండుట విచారకరమైనవిషయము – సంఘర్షణ తప్పించుకొనుటకు మా చేతనైనదంతయు చేసినాము – కాని శాంతముగా మానవకారుణ్యప్రధానమైనపని చేయుట మేము మానగలమా?

ఖాన్ సాహెబ్ గారి పట్ల పరిపూర్ణ విశ్వాసము

సరిహద్దురాష్ట్ర కాంగ్రెసు సంఘమువారు జూను ౧౮వ తేదిన నాలుగుగంటలసేపుచర్చలు జరిపి డాక్టర్ ఖాన్ సాహెబుగారి రాజీనామాను అంగీకరింపనిరాకరించిరి, వారినాయకత్వముపట్ల విశ్వాసంప్రకటించిరి,

రాజీనామాను నిరాకరించుచుచేయబడిన తీర్మానానికి అనుకూలురు ౧౮మంది ప్రతికూలురు ౩ మంది, తీర్మానములో ఈవిధముగా తెల్పబడినది

"సరిహద్దురాష్ట్ర కాంగ్రెసుసంఘమువారి అభిప్రాయంలో, డాక్టర్ ఖాన్ సాహెబు గారి వ్యక్తిగత, కుటుంబవ్యవహారాలకును వారిరాజకీయజీవితానికిని సంబంధములేదు ఈసంఘమువారికి వారియందును వారినాయకత్వమందు పరిపూర్ణవిశ్వాసమున్నది – ప్రజాజీవితమునుంచి విరమించవలదనియు, ప్రత్యర్థులప్రచారానికిలొంగవలదనియు, వారిని ఈసంఘమువారు కోరుచున్నారు,"

సామ్రాజ్యమమకారము పోవలెను

చియాంగ్ కుషేక్ గారి సతి ఉపన్యాసము

చియాంగ్ కుషేకు గారిసతి జూను ౧౭వ తేదిన అమెరికాకు చేసిన బ్రాడుకాస్టు ఉపన్యాసములో ఇట్లు చెప్పినది –

"సాధారణ జీవితమునందు శాసనధిక్కర్త లనుశిక్షించుటకు పోలీసువారలుండునట్లే అంతర్జాతీయపోలీసులుకూడ ఉండుట అవసరము – శాసనమునతిక్రమించిన రాజ్యములు కూడ శిక్షార్హములైయుండవలెను – కావున శాంతిని స్థాపించుటకు అందరునుతోడ్పడుటవిధి – ఈయుద్ధములో చేసినత్యాగములవల్ల ప్రజాస్వామికరాజ్యములు యుద్ధములు సంభవించినతర్వాత గెలుచుటకంటె ముందుగా యుద్ధములే రాకుండ చేసికొనుటమంచిదని తెలిసికొనగలరు – కొత్తప్రపంచములో సంఘవ్యవస్థయందలి అన్నిజాతుల వారలకును తమసహజప్రతిభను వికసింపజేసికొనుటకు అవకాశముండునట్లు చేసిననేగాని యుద్ధములు రాకుండపోవు – వ్యక్తులవలెనే దేశాలుగూడ తమప్రత్యేకములైనహక్కులను ఇతరులతో కలిసి అనుభవించినచో వాటిని శాశ్వతముగా అనుభవించగలరు – కాని వాటిని తమకట్టుకొనుటకు చూచినచో వాటిని కోల్పోవుదురు – పరుల సొత్తును పీడుకొనిపోవుట సామ్రాజ్యమమకారమునకు అన్నివిధముల యుద్ధపూర్వకాలపు ప్రాతలక్షణములన్నియు లేకుండ చేయబడవలెను

ధోవతిలో ఒకలక్షరూపాయలు

అలహాబాదులో న్యాగ్రించుచుండగా ఒకరు ఉండుటనుచూచి ఒకరు అన్యస్థలమువల్ల నడుచుచు భోజనముకొరకు పోవలెనని కోరలేదు – ఏమిటా సంగతి యని విచారించుటకు పోలీసువారు అతనికడకు వెళ్ళి చూడగా ఆయన వచ్చియుండెను – పైన వెక్కిరిక్ పంకా తిరుగుచు నేయుండెను – పోలీసుఅధికారిని ఈసమాచారమును పోలీసువారికి తెలిపెను – పోలీసువారు వచ్చిచూడగా అతని ధోవతిలో ఒక్కొక్కటి రూ౧౦౦౦౦ విలువగల ఒకలక్షరూపాయల నోట్లుగల కవరొకటి యుండిన కనుగొనిరి – కోటుజేబులలోను కలిసి మొత్తము ౩ లక్షరూపాయలనగదున్న ఉండెను ఈయనకాన్పూరులో స్థాపితమైన హిందూస్థాను కమర్షియల్ బాంకువారియొక్క ప్రతినిధియని కనబడినది – ఇతడు ఎండదెబ్బతిని చనిపోయినట్లుండెను –

చర్చిల్

"చర్చిల్" అనేదిన్ని ఇంగ్లీషు తర్జుమాయున్న నిజాం ప్రభుత్వప్రకటనశాఖవారు పిడదానినికృతజ్ఞతతో అందుకొన్నాము – ఇందులో బ్రిటిషుప్రధాని చర్చిల్ గారు బ్రిటిషు పార్లమెంటులో అప్పుడప్పుడు యుద్ధస్థితినిగూర్చి చేసిన ప్రకటనలనుండి కొన్నిఉద్ధృతములుగలిగియున్న కవిత్వములు ఇందు కనబడుచున్నవి – అనేకసన్నివేశములందు చర్చిల్ గారి ప్రయత్నము మాప్రొఫైలు ... ఇది ... "లెట్ హిస్ ఓల్డ్ న్యూ లెప్ట్" ... చర్చిల్ గారిని ఇందు స్మరింపచేయుచున్నది – ఇదిఇంగ్లీషు అమ్మకొబడినది – ఖరీదు అణాపెన్నీలు ప్రస్తుత చూడదగ్గ గానున్నది

హి. హి. వ. నిజాంస్టేటు రైల్వే

ప్రస్తుత యుద్ధపరిస్థితులనుబట్టి 24 జూలై 1942 తేదిని పండరిపురములో జరుగు ఆషాఢ ఉత్సవమునకు తగ్గింపుచార్జీలు ఇవ్వజాలమందుకు రైల్వేవ్యవస్థాపకులు విచారించుచున్నారు.

ఇంతేగాకుండా రైలుద్వారాగాని, రోడ్డుద్వారాగాని ఆషాఢోత్సవమునకు వెళ్లు యాత్రికులకు ప్రత్యేక రాకపోకలసౌకర్యములుగూడా గలిగించజాలనందుకు విచారించుచున్నారు.

తేది 17-6-1942

చీఫ్ కమర్షియల్ మేనేజర్

నిజామాబాదు ఆర్యసమాజము వార్షికోత్సవము

"ఆర్యసమాజము నిజామాబాదు వార్షికోత్సవము మహావైభవముగా జరిగెను. ఆసందర్భములో ఆర్య ప్రతినిధిసభ హైదరాబాదుస్టేటునుండి పం. వినాయకరావు బారట్ లా గారును పం. నరేంద్ర పం. బన్సిలాల్ వ్యాస్ ప్రహ్లాదు భజనిక వచ్చిరి. మూడు రోజులవరకు గోరాలను విశాలస్థలములో పం. వినాయకరావుగారు ప్రజలకు ఉపన్యాసమొసగిరి. ఉదదినమున కేశవ మెమోరియల్ స్కూల్ కొరకు రు ౧౦౦-౦-౦లు మారురూపాయలనుంచి పండిత్ గారికి సమర్పించబడినదని ప్రకటించిరి"

పైవాక్యములను రయ్యతుపత్రికలో చదివి నాకుచాలా ఆశ్చర్యముగల్గినది. ఏమందురనగా, ప్రపంచములో ఆర్యసమాజము స్థాపించుటకు కారణము—అసత్యమున్యజించి సత్యమును స్థాపించుటకొరకైయుండి నేషనల్ న్యూస్ సర్వీసు ఎడిటర్ గారు ఆర్యప్రతినిధిసభ హైదరాబాదుస్టేటు ఉపమంత్రిగారైయుండియు విచక్షణ లేకుండా [illegible] బద్ధములు వ్రాయుటఆశ్చర్యము.

[illegible] ఉత్సవముయొక్క సంగతులేమనగా— [illegible] బాదు ఆర్యసమాజము వార్షికోత్సవము ౨౨-౨౩-౨౪-తేదీలలో నిశ్చయమైనది ఉత్సవముకొరకు హైదరాబాదునుండి ౨౧-౫-౪౨ బాదునిజామాబాదుకు పండితులు వచ్చేవారుండిరి. గాని ఆర్యప్రతినిధిసభ అధ్యక్షులు వారికిమంత్రిగారిఆర్యజగత్తులో ఎక్కడుజరుగని గొప్పస్వాగతమొసర్చుటకైన ఏర్పాట్లువిని ౨౧-౫-౪౨ కో హైదరాకుండా ౨౨-౫-౪౨ కదయం రైలుకు హైదరాబాదునుండి బయలుదేరిరి. నిజామాబాదునుండి మార్వాడిభుజేష్ప్రసాదు మోటర్ తీసుకొనిరైలురాకముందే కామరెడ్డిరైల్వేస్టేషనుయొద్దకామకొనియుండి రైలురాగానే రైలునుండి పం. వినాయకరావుగారిని పం. శ్రీరామశర్మ శాస్త్రిగారినివారిగేరాలను దింపించి మోటర్ కారులోయెక్కించుకొని నిజామాబాదు బయలుదేరిరి. దక్షిణకేసరిగారిమస్వాగతసఖమున మోటుమనచ్చుటలో ఆలస్యమైనది. రైలువుంనుగానే నిజామాబాదుచేరను. రైలుస్టేషనుయొద్ద ఆఖండస్వాగతమొనర్చబడియునని షుమారు ౩౦౦మంది వాలంటీర్లు [illegible] పెద్దకల్లర్లుంచాలును తీసుకొని ప్లాటుఫారముమీద వేచియుండిరి. రైలురాగానే రైలులో దక్షిణకేసరిగారు తదితరులు కామారెడ్డి స్టేషనులోనే దింపుకున్నారని [illegible] మోటరులో నిజామాబాదుకు వస్తాయున్నారని తెలిసినందువ స్వాగతమండలివారు జయధ్వనులతో స్టేషనునుండివాపసు అయిగోశాలకువచ్చిరి. అంతలోనే మోటర్ వచ్చిచేరను. మోటరులో యున్నా వారికివల్లర్లుండాలతో మూర్దాబాద్ధ్వనులతో స్వాగతమిచ్చి శాంతముగా తమతమువుంస్థలపోయిరి.

౨౨-౫-౪౨ సాయంత్రం ౭ గంటలకు ఉత్సవములో ప్రజలుపాల్గొనిరి. ప్రహ్లాదు వ్యాస్ దేవుగార్ల భజన పాడినతర్వాత నరేంద్రప్రసాదు సక్సేనాగారు ఉపన్యాసమునకై నిలబడగానే ప్రజలునరేంద్రమూర్దాబాదు ఘోషణచేసి మీఉపన్యాసమేమువినమని సక్సేనాగారిని కూర్చోబెట్టిరి. తర్వాత పం. శ్రీరామశర్మశాస్త్రిగారు గంభీరఉపన్యాసము ప్రారంభించిరి. ప్రజలు ఉత్సాహపూర్వకముతో జయజయ ధ్వనులతో పుష్పమాలలు శాస్త్రిగారికిసమర్పించియు జయధ్వనులుచేసిరి, పిదపతర్వాతదక్షిణకేసరిగారు లేచి శ్రీరామశాస్త్రిగారి వ్యాఖ్యానమును ఖండించ ప్రారంభించిరి. ప్రజలుమీయొక్క ఖండనఉపదేశము మేమువినముఅని ఘోషించినందున కేసరిగారినికూడా మూర్దాబాదుధ్వనులతో సత్కరించిరి కేసరిగారు నోరుమూసుకొనికూర్చుండిరి. తర్వాత కాంతిపాఠము జరిగెను. సభముగిసెను.

వల్లర్లుండాలస్వాగత మెందుకుజరిగెను?

స్వార్థత్యాగి ఆర్యసమాజముకార్యకర్త పం, డి. వి. స్వామిగారు తొమ్మిది సంవత్సరములనుండి నిజామాబాదులో సమాజము స్థాపించి చేసిన అపారసేవ అందరికి విదితమే.

హైదరాబాదుసత్యాగ్రహము సమాప్తిఅయినతర్వాత ఇంటరు నేషనల్ ఆర్యన్ లీగు అధ్యక్షులును, సత్యాగ్రహ ప్రసమడిక్టేటరును మహాత్మనారాయణస్వామిగారిచేతులలో ౨౩-౧౧-౪౦ రోజున నిజామాబాదులో దయానంద అనాథాశ్రమము ఉద్ఘాటన్ సమారంభముధ్యజారోహణము జరిపించియుండిరి.

౨౭-౨-౪౧రోజున సాధారణసభజరిగెను. ఆసభలో అనాథాశ్రమముయొక్క నియమములు కార్యకారిణిసభ యెన్నుకొనిరి. ఆశ్రమము ప్రధాన్ నరేంద్రప్రసాద్ ను ఉప ప్రధాన సప్తు కిషన్ రావు హైకోర్టువకీలుగారు నుముఖ్యఅధిష్టాతా డి. వి. స్వామిగారును, మంత్రి రామచంద్రారెడ్డిగారిని కగైరా యెన్నుకొనిరి.

డి. వి. స్వామిగారు ఆశ్రమముకొరకుచందాలుప్రోగుచేయుటకు బొంబాయిపోయి రు ౪౦౦-౦ ౦లు వసూలు చేసివచ్చిగారియొద్ద ఆశ్రమముపెట్టెలో జమకట్టిరి. స్వామిగారిమకు కొరకు బ్యాంక్ లోకూడా అనేకమైన సామానులు ఆశ్రమమునకుసంబంధించినవన్ని పనూలుచేస్తూ ఆర్యసమాజము నిజామాబాద్ లోనే ఉంచుతూయుండెను. అనాథాశ్రమము ఆర్యసమాజమునకుమేమీసంబంధము లేదు పబ్లిక్ పైయుండేను. హైదరాబాదుసంస్థానపు ఆర్యప్రతినిధి సభయొక్క స్టేట్ మంత్రిగారైన నరేంద్రప్రసాద్ సక్సేనాగారు డి. వి. స్వామిగార్ని ఆశ్రమముఆస్తిస్థలము ప్రతినిధికి రిజిష్టరుచేయుమని స్వామిగారు ఆర్యసమాజధర్మముకొరకు ఉపవాసదీక్ష ధూనివల్లకుతో రెండుమూడురూపాయలు పనూలుచేసికొన్నయిల్లుగాకు తెలియకుండా పబ్లిక్ కు తెలియకుండా ప్రతినిధికిరిజిష్టరు చేసుకున్నారు. ఈఆశ్రమముకూడా చెయ్యమంటూయున్నారు. నేను ఒప్పుకొనను పబ్లికసొమ్ముపబ్లిక్ కు తెలియకుండా మీకుయిచ్చుటనాపనికాదు. అనిచెప్పినందునఅప్పటినుండిఆతనిపైలేనిపోని అపవాదములు కల్పించుకొంటూ కొత్తపాలకవర్గములో యేర్పాటుచేసి స్వామిపైప్రజలలో అవిశ్వాసముకలిగేటట్లు ప్రచారముసాగించుచూ 'హిందుస్థాన్' పత్రిక, ఆర్యభాను [illegible] గైరాలలో ప్రకటించిరి. 'గోలకొండ,పత్రిక ౧౫-౧-౪౨' సంచికలో ఆవిశ్వాసప్రకటనకు గోలకొండపత్రిక ౧౭-౨-౪౨ సంచికలలో నిజామాబాద్ అసత్యవార్త అని అనాథాశ్రమముఉపప్రధాన సప్తు కిషన్ రావుగారు జవాబిచ్చిరి,

అప్పటినుండిఆశ్రమము యేవిధముచేతనైనా పనగొట్టవలయునని నరేంద్రప్రసాద్ చేసినకుట్రలుఆవసరమైనవాడు పబ్లిక్ కు కరపత్రముద్వారా చూపించగలము.

ఇటువంటిఅన్యాయము స్వామిగారిపైజరుగుటకుకారణమేమని ప్రతినిధికిపబ్లిక్ మహాజరుపంపిరి. ఆ నిజవిచారణయేమియు జరుగలేదు. ఆర్యసమాజము నాదు డి. వి. స్వామిఆర్యసమాజము నిజామాబాదుకు ప్రచారకులుగారనియు లోకులు చెప్పుకుంటూయుగాని నిజామాబాదుకు యెవ్వరు ప్రచారకులులేరని తీర్మానించిరి.

ప్రతినిధిమంత్రి నరేంద్రప్రసాద్ డి. వి. స్వామిప్రతినిధికరపున ప్రచారకులుకారని "ఆర్యభాను" లో ప్రకటించిరి. అవియిట్లు యుండగా స్వామిగారుసంపాదించిన పబ్లిక్ ఆస్తిని స్వామిగారులేనిసమయంలో ప్రతినిధివాండ్లుఇట్లుఅన్యాయము చేయుటమంచిదికాదనియు స్వామిగారిపైమోపిన నేరములు పబ్లికులోకి తేవలయునని ౧౪-౫-౪౨ సాయంత్రం ౭ గంటలకు దయానందఅనాథ ఆశ్రమముస్థలములో చేయనిశ్చయించి పబ్లిక్ (దండోరా) జాగంటవాయించుచూ తెలియపర్చిరి. స్వామిగారియొక్క [illegible] ములో పబ్లిక్ యొక్క రాయిష్టమువచ్చినట్లు తమయొక్క అభిప్రాయము వెల్లడించమని అధ్యక్షులైన సప్తుకిషన్ రావుగారు పబ్లిక్ సూచన [illegible]. ఈసభజరిగినట్లయితే ఆర్యసమాజము నిజామాబాద్ కార్యకర్తలయొక్క సర్వాధికార్లమయొక్క రహస్యకుట్రలుబయలుపడునని సభజరిగితే దంగా కొట్లాటజరుగునని పోలీసువారికి ఫోనుచెప్పించి పోలీసువారి సహాయ్యమునకోరిరి. సర్కిల్ ఇనస్పెక్టరు, సబ్ ఇనస్పెక్టర్లు కొంతమందిపోలీసులు తుపాకులుమందుగుండ్లతో సహా గెత్తుకుంటూవచ్చిరి. వారువచ్చేవరకు రఘునాథ ప్రొత్తబట్టయొక్కండిరి. సభ ఆశ్రమముస్థలములో జరుగుటకుమంచిగాదు అనిచెప్పినందున శ్రీ సప్తుకిషన్ రావు హైకోర్టువకీలుగారిగృహమునందు విశాలస్థలములో జరిగెను. సుమారు ౫౦౦మంది పాల్గొనిరి. అధ్యక్షులు స్వామిగారియొక్క నేరలో యేమైనమీరుఆక్షేపణలున్నవా ఉంటే తెలుపగలరు. అనిచెప్పినమయమువ్వరి అందరు స్వామిగారినిపొగడించి స్వామిగారునిస్వార్థులు నిజామాబాదుప్రజలు వారికొరకుమాప్రాణములైన పనర్పించటానికి సిద్ధంగాయున్నాము. అనిచెప్పిరి అనాథఆశ్రమముయొక్క ప్రొత్తకార్యకర్తలుయెన్నుకొనబడిరి. ఆర్యసమాజమువారు ఒక ఆంధ్రవైదిక్ ప్రచారకునిఇట్లుచేయుట ప్రతిఆంధ్రఆర్యసోదరులకు విచారదుఃఖకరమైనసంగతియని పైకార్యకర్తలకు వల్లర్లుండాలస్వాగతము మూర్దాబాద్ ధ్వనులుజరిగెను.

(ఒక ఆర్యసమాజి.)

నిజామాబాద్,
౭-౬-౪౨
